# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 43, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం -02 - మే - 2025


### ఆయనేదో సొంత ప్రపంచంలో బ్రతుకుతున్నట్టుంది...

## బాబా రాందేవ్ పై ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యలు



రూహ్ అఫ్జాపై వ్యాఖ్యలు: యోగా గురు రామ్‌దేవ్‌పై కోర్టు ధిక్కరణ

గత ఆదేశాల ఉల్లంఘన: ఢిల్లీ హైకోర్టు ప్రాథమిక నిర్ధారణ

అభ్యంతరకర వీడియో ప్రచురణపై కోర్టు ఆగ్రహం

"ఆయన ఎవరి నియంత్రణలో లేరు": జస్టిస్ అమిత్ బన్సల్ వ్యాఖ్య

### జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు..

## ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్ల వసూళ్లు




గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 12.6 శాతం వృద్ధి నమోదు

దేశీయ లావాదేవీల ద్వారా రూ. 1.9 లక్షల కోట్లు వసూలు

దిగుమతుల ద్వారా రూ. 46,913 కోట్ల ఆదాయం

జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇదే అత్యధిక నెలవారీ వసూలు

### అమరావతిలో ప్రధాని మోదీ సభకు

## పొంచి ఉన్న వానగండం



నేడు ఏపీకి ప్రధాని మోదీ... అమరావతి పనుల పునఃప్రారంభం

బంగాళాఖాతంలో ఆవర్తనం... కోస్తాకు వర్ష సూచన

అప్రమత్తమైన అధికారులు... నోడల్ ఆఫీసర్ నేతృత్వంలో సమీక్ష

### పీవోకేలోకి చొరబడి కొట్టడమే కాదు.. మనం అక్కడే కూర్చుండిపోవాలి

### కేంద్రానికి ఒవైసీ కీలక సూచన



పహల్గామ్ దాడి నేపథ్యంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అంతం చేయాలని ఒవైసీ డిమాండ్

పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలు ఖాళీ చేస్తే భారత్ ఆక్రమించుకోవాలని సూచన

పీవోకే భారత్‌దేనన్న పార్లమెంట్ తీర్మానాన్ని గుర్తు చేసిన అసద్

గత ఉగ్రదాడులను ప్రస్తావిస్తూ, దీనికి ముగింపు పలకాలని వ్యాఖ్య

పాక్‌పై చర్యల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన ఎంఐఎం అధినేత

## ఆ డబ్బులన్నీ ఎక్కడకు పోయాయో తెలియడం లేదు!

### ఆర్టీసీని కాపాడుకునే బాధ్యత మీదే: రేవంత్ రెడ్డి

- మాజీ సీఎం కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లారన్న రేవంత్ రెడ్డి
- వడ్డీలకే కొత్తగా రూ.1.58 లక్షల కోట్ల రుణం తీసుకోవాల్సి వచ్చిందని వ్యాఖ్య
- లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలిపోయిందన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వ ఆదాయం రూ.18 వేల కోట్లు, అప్పుల కిస్తీలు, జీతాలకే అధిక వ్యయమని వెల్లడి
- కేసీఆర్ శాపనార్థాలకు భయపడమన్న ముఖ్యమంత్రి



- సమ్మె విరమించుకోవాలని ఆర్టీసీ కార్మికులకు రేవంత్ విన్నపం
- ఆర్టీసీ క్రమంగా లాభాల బాట పడుతోందన్న సీఎం

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆ డబ్బంతా ఎక్కడకి పోయిందో కూడా తెలియడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన మిగతా..2లో

## కేటీఆర్ కు మరో అంతర్జాతీయ ఆహ్వానం



### ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్‌కు బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు ఆహ్వానం

### జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో సదస్సు

### ముఖ్యవక్తగా పాల్గొనాలని నిర్వాహకుల విజ్ఞప్తి

హైదరాబాద్ : మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారు. 2025 జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు మిగతా..2లో

### శ్రామికులందరికీ రూ. 3 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు

## ఉచిత ప్రమాద బీమా సౌకర్యం: పవన్ కల్యాణ్

- మేడే సందర్భంగా శ్రామికులతో పవన్ ముఖాముఖి
- కూలీలను ఇకపై 'ఉపాధి శ్రామికులు'గా పిలవాలని సూచన
- పని ప్రదేశంలో మరణిస్తే పరిహారం రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షలకు పెంచుతున్నామని ప్రకటన



**తమ ప్రభుత్వానికి ఉపాధి శ్రామికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని, పనిచేసే వారికి అండగా నిలుస్తామని పవన్ కల్యాణ్**

**అమరావతి,:** దేశ నిర్మాణంలో శ్రామికుల పాత్ర అత్యంత కీలకమని, వారు లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. కార్మిక దినోత్సవం (మేడే) పురస్కరించుకుని ఈరోజు ఆయన శ్రామికులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, శ్రామికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఇకపై కార్మికులను 'కూలీలు' అని కాకుండా 'ఉపాధి శ్రామికులు' అని గౌరవంగా సంబోధించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే వారికే అత్యధిక గౌరవం దక్కాలని అన్నారు. 'డిగ్నిటీ ఆఫ్ లేబర్' అనేది చాలా ముఖ్యమని, కండలు కరిగించి పనిచేసే శ్రామికులు లేకపోతే దేశంలో ఎలాంటి ప్రగతి ఉండదని చెప్పారు. తాము ఓట్ల కోసం కాకుండా సేవా దృక్పథంతో పనిచేస్తున్నామని, మూగజీవాల మిగతా..2లో

# ఇదీ ఓ గెలుపేనా....

## - చంద్రబాబుపై జగన్ ఫైర్

- టీడీపీ ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో ధ్వజం
- రాష్ట్రంలో 'రాక్షస పాలన' సాగుతోందని వ్యాఖ్య
- స్థానిక ఎన్నికల్లో బెదిరింపులు, ప్రలోభాలకు పాల్పడ్డారని ఆరోపణ
- కుప్పం, పిఠాపురం, మార్కాపురం, గొండ్లపెంట ఘటనల ప్రస్తావన
- కార్యకర్తలకు 'జగన్ 2.0'లో పెద్దపీట వేస్తానని భరోసా



**అమరావతి,:** రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్నది రాక్షస పాలన అని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మిగతా..2లో

# అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం: చంద్రబాబు

- ఆత్మకూరు నుంచి 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించిన సీఎం
- కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్య
- అమరావతిలో భూముల విలువ పెరిగిందన్న చంద్రబాబు



**అమరావతి,:** మేడే సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 11 ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించి, రాష్ట్రంలోని కార్మికులు, అభివృద్ధి ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో అత్యధికంగా అసంఘటిత కార్మికులే ఉన్నారని, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో మిగతా..2లో

### నష్టపోయిన 630 మంది రైతులకు వైసీపీ తరపున రూ. 1.30 కోట్ల పరిహారాన్ని అందిస్తున్నాం: వైఎస్ అవినాశ్ రెడ్డి



అరటి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమయిందన్న అవినాశ్

నష్టపోయిన రైతులను జగన్ పరామర్శించారన్న వైసీపీ ఎంపీ

పులివెందుల మెడికల్ కాలేజీ సీట్లు వద్దని ప్రభుత్వం తిప్పి పంపింది

## అమరావతిపై ప్రధాని మోదీకి ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నలు




- మోదీ గారూ... ఈసారైనా అమరావతి కట్టేనా? లేక మళ్ళీ మట్టేనా?: షర్మిల
- గత హామీల గుర్తుగా అమరావతి మట్టిని ప్రధానికి పంపుతున్నట్లు వెల్లడి
- రాజధాని నిర్మాణానికి రూ.1.5 లక్షల కోట్లు బేషరతుగా ఇవ్వాలని డిమాండ్
- ఢిల్లీని మించిన రాజధాని కడతామని లిఖిత హామీ కోరిన షర్మిల
- విభజన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం, విభజన హామీల అమలు విషయంలో ప్రధానమంత్రి

## నష్టపోయిన 630 మంది రైతులకు వైసీపీ తరపున రూ. 1.30 కోట్ల పరిహారాన్ని అందిస్తున్నాం: వైఎస్ అవినాశ్ రెడ్డి

**అమరావతి,:** అకాల వర్షాలు, వడగళ్ల వానతో నష్టపోయిన కడప జిల్లా అరటి రైతులను ఆదుకోవడంలో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి విమర్శించారు. పులివెందులలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం బాధితులకు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా సాయం అందించలేదని ఆరోపించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లింగాల మండలంలో ఉద్యాన పంటలు, ముఖ్యంగా అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అవినాశ్ రెడ్డి గుర్తుచేశారు. నష్టపోయిన రైతులను వైసీపీ అధినేత జగన్ పరామర్శించి, పార్టీ తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఆ హామీ మేరకు, నష్టపోయిన 630 మంది రైతులకు పార్టీ తరపున హెక్టారుకు రూ. 20 వేల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు జగన్ ఆమోదం తెలిపారని వెల్లడించారు. మొత్తం రూ. 1.30 కోట్ల విలువైన పరిహారాన్ని త్వరలోనే డీడీల రూపంలో ఆయా గ్రామాల పార్టీ నాయకుల ద్వారా రైతులకు అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని, తన బాధ్యతను గుర్తించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం రూ. 26 కోట్లతో అరటి రైతుల కోసం నిర్మించిన కోల్డ్ స్టోరేజ్‌ను ప్రస్తుత కూటమి ప్రభుత్వం వినియోగంలోకి తీసుకురావడంలో విఫలమైందని అవినాశ్ రెడ్డి ఆరోపించారు. దీనివల్ల ధరల స్థిరీకరణకు అవకాశం లేకుండా పోయిందని, ఫలితంగా అరటి ధరలు పడిపోయి రైతులు నష్టపోతున్నారని అన్నారు. పులివెందుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనడానికి ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు. పులివెందుల మెడికల్ కాలేజీ విషయంలో ప్రభుత్వ తీరును ఆయన తప్పుబట్టారు. వైసీపీ ప్రభుత్వం కళాశాలను నిర్మించి 50 సీట్లు సాధిస్తే, వాటిని వద్దని ప్రస్తుత ప్రభుత్వం తిప్పి పంపిందని ఆరోపించారు. కళాశాలకు వైఎస్సార్ పేరును తొలగించడం ద్వారా ప్రభుత్వం తృప్తి చెందుతోందని, కానీ ప్రజల హృదయాల్లోంచి ఆయన స్థానాన్ని చెరపలేరని అన్నారు. జిల్లాలో గంజాయి రవాణా పెరిగిపోయిందని, గత ప్రభుత్వం మద్యపాన నియంత్రణకు చర్యలు తీసుకుంటే, ప్రస్తుత ప్రభుత్వం వీధికి ఒక మద్యం దుకాణం తెరుస్తోందని ఆరోపించారు.

## పీవోకేలోకి చొరబడి కొట్టడమే కాదు..
## మనం అక్కడే కూర్చుండిపోవాలి కేంద్రానికి ఒవైసీ కీలక సూచన

**హైదరాబాద్, :** పహల్గామ్ ఉగ్రదాడి ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో, మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై తీవ్రంగా స్పందించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోకి చొరబడి దాడులు చేయటం కాదని, శాశ్వతంగా అక్కడే ఉండిపోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. దాడులకు ప్రతిదాడులు చేయడం కాకుండా, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా భారత్ అడుగులు వేయాలని డిమాండ్ చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) విషయంలో ఒవైసీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను ఇస్లామాబాద్ ఖాళీ చేయిస్తోందన్న వార్తల నేపథ్యంలో ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. "పాకిస్తాన్ ఖాళీ చేస్తే, మనం వెళ్లి అక్కడ కూర్చోవాలి. అక్కడే ఉండిపోవాలి. ఈసారి చర్యలు తీసుకుంటే, ఇంట్లోకి చొరబడి అక్కడే తిష్ఠ వేయాలి. అంతటితో ముగించాలి" అని ఆయన ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ పేర్కొన్నారు. కేవలం దాడులు చేసి వెనక్కి రావడం కాదని, పీవోకేలో స్థిరంగా ఉండాలని ఒవైసీ అభిప్రాయపడ్డారు. పీవోకే భారతదేశంలో అంతర్భాగమని భారత పార్లమెంట్ తీర్మానం చేసిందని ఒవైసీ గుర్తు చేశారు. "బీజేపీ నేతలు 'ఘర్ మే ఘుస్ కే మారేంగే' (ఇంట్లోకి చొరబడి కొడతాం) అంటారు. నేను 'ఘర్ మే ఘుస్ కే బైఠ్ జావో' (ఇంట్లోకి చొరబడి కూర్చోండి) అంటున్నాను. ఈ ఉగ్రవాదానికి ఇక ముగింపు పలకాలి" అని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని లుంబినీ పార్క్, దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్లతో పాటు ముంబై 26/11, పుల్వామా, ఉరి, పఠాన్‌కోట్, రియాసీ దాడులను ప్రస్తావిస్తూ, ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, దీనిని ఇక ఆపాలని అన్ని ప్రతిపక్షాలు ప్రభుత్వానికి చెబుతున్నాయని అన్నారు.

# కేటీఆర్ కు మరో అంతర్జాతీయ ఆహ్వానం

హైదరాబాద్ : మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారు. 2025 జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ప్రొఫెసర్లు, వివిధ దేశాల నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఇండియా సాధిస్తున్న ప్రగతిని కేటీఆర్ వివరించనున్నారు. "భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు" అనే థీమ్‌తో ఈ సంవత్సరం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటుందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చాటొచ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. భారత్‌ను ప్రపంచానికి దగ్గర చేయడం, పరిశోధన, సాంకేతికత, విధానాల్లో ఇతర దేశాల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం.

## ఆయనేదో సొంత ప్రపంచంలో బ్రతుకుతున్నట్టుంది...
## బాబా రాందేవ్ పై ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,:** యోగా గురు బాబా రామ్‌దేవ్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హమ్‌దర్ద్ సంస్థకు చెందిన 'రూహ్ అఫ్జా' శీతల పానీయంపై ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించి గతంలో ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించారని గురువారం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో, ఆయనపై ప్రాథమికంగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాల్సి వస్తుందని జస్టిస్ అమిత్ బన్సల్ హెచ్చరించారు. విచారణ సందర్భంగా రామ్‌దేవ్ తీరుపై, "ఆయన (రామ్‌దేవ్) ఎవరి నియంత్రణంలో లేరు... ఆయనేదో తన సొంత లోకంలో జీవిస్తున్నట్టుంది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. పతంజలికి చెందిన గులాబ్ షర్బత్‌ను ప్రమోట్ చేస్తూ, రూహ్ అఫ్జాపై రామ్‌దేవ్ 'షర్బత్ జిహాద్' తరహా వ్యాఖ్యలు చేశారని, ఆ పానీయం లాభాలను మతపరమైన కార్యకలాపాలకు వాడుతున్నారని ఆరోపించారని హమ్‌దర్ద్ నేషనల్ ఫౌండేషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యాఖ్యలు మత సామరస్యానికి భంగం కలిగించేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో ఈ వ్యాఖ్యలను "సమర్థించలేనివి" అని పేర్కొన్న హైకోర్టు, హమ్‌దర్ద్ ఉత్పత్తుల గురించి అభ్యంతరకర ప్రకటనలు చేయరాదని ఏప్రిల్ 22న రామ్‌దేవ్‌ను స్పష్టంగా ఆదేశించింది. వివాదాస్పద కంటెంట్‌ను తొలగిస్తానని రామ్‌దేవ్ అప్పట్లో కోర్టుకు హామీ కూడా ఇచ్చారు. అయితే, ఈ ఆదేశాలను, ఇచ్చిన హామీని బేఖాతరు చేస్తూ రామ్‌దేవ్ ఇటీవల మళ్లీ అభ్యంతరకర వీడియోను ప్రచురించినట్లు కోర్టు గుర్తించింది. "గత ఆదేశాలు, ఆయన అఫిడవిట్, తాజా వీడియోను పరిగణనలోకి తీసుకుంటే.. ఇది ప్రాథమికంగా కోర్టు ధిక్కరణ కిందకే వస్తుంది" అని జస్టిస్ బన్సల్ స్పష్టం చేశారు. తాను ఏ బ్రాండ్ పేరు ప్రస్తావించలేదని రామ్‌దేవ్ గతంలో వాదించారు. ఇదే వ్యవహారంపై మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ ఇటీవల రామ్‌దేవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

## జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు..
## ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్ల వసూళ్లు




**న్యూఢిల్లీ,:** దేశంలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డును నెలకొల్పాయి. 2025 ఏప్రిల్ నెలకు గాను రికార్డు స్థాయిలో రూ. 2.37 లక్షల కోట్లు వసూళ్లు నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఒక నెలలో ఇంత భారీ మొత్తం వసూలు కావడం ఇదే తొలిసారి. 2024 ఏప్రిల్ నెలలో నమోదైన రూ. 2.10 లక్షల కోట్ల వసూళ్లే ఇప్పటివరకు అత్యధికం కాగా, తాజా గణాంకాలు ఆ రికార్డును అధిగమించాయి. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ప్రస్తుత వసూళ్లలో 12.6 శాతం వృద్ధి నమోదైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతకుముందు నెల, అంటే 2025 మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ. 1.96 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా సమకూరిన పన్ను మొత్తం రూ. 1.9 లక్షల కోట్లుగా ఉంది. గత ఏడాదితో పోలిస్తే ఇది 10.7 శాతం అధికం. అదేవిధంగా, దిగుమతి చేసుకున్న వస్తువులపై విధించిన జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయం రూ. 46,913 కోట్లుగా నమోదైంది. ఈ విభాగంలో వృద్ధి 20.8 శాతంగా ఉంది. ఇక రూ. 27,341 కోట్ల రిఫండ్లను జారీ చేసిన అనంతరం, నికర జీఎస్టీ వసూళ్లు రూ. 2.09 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. నికర వసూళ్లలో వృద్ధి 9.1 శాతంగా ఉందని కేంద్రం తెలిపింది. దేశంలో వివిధ పరోక్ష పన్నుల స్థానంలో 2017 జులై 1 నుంచి జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. తొలి నెలలో వసూళ్లు సుమారు రూ. 92 వేల కోట్లుగా నమోదయ్యాయి. ఆరంభంలో కొన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ, 2018 ఏప్రిల్‌లో తొలిసారిగా జీఎస్టీ వసూళ్లు లక్ష కోట్ల రూపాయల మార్కును దాటాయి. కోవిడ్ మహమ్మారి సమయంలో వసూళ్ల వేగం కొంత తగ్గినా, 2022 ఏప్రిల్ నుంచి తిరిగి పుంజుకున్నాయి. అప్పటి నుంచి దాదాపు ప్రతినెలా రూ. 1.50 లక్షల కోట్ల పైనే వసూళ్లు నమోదవుతున్నాయి. గత ఏడాది ఏప్రిల్ లో తొలిసారి జీఎస్టీ వసూళ్లు రూ. 2 లక్షల కోట్ల మార్కును (రూ. 2.10 లక్షల కోట్లు) దాటగా, సరిగ్గా ఏడాది తర్వాత ఈ ఏప్రిల్ లో ఆ రికార్డును అధిగమించి రూ. 2.37 లక్షల కోట్లతో సరికొత్త గరిష్ఠాన్ని నమోదు చేయడం విశేషం.

# అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం

మొదటి పేజి తరువాయి



గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో వారు అనేక కష్టనష్టాలకు గురయ్యారని అన్నారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నప్పటికీ, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆ ఆదాయాన్ని వదులుకుని ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనికి తోడుగా నాలా చట్టాన్ని కూడా రద్దు చేసినట్లు ఆయన వెల్లడించారు. కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి ఆరోగ్య అవసరాల కోసం కర్నూలు, గుంటూరులలో వంద పడకల సామర్థ్యంతో ప్రత్యేక ఆసుపత్రులను నిర్మిస్తున్నామని వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం ద్వారా ఆంధ్ర యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం కోసం రైతులు స్వచ్ఛందంగా తమ భూములను ప్రభుత్వానికి అప్పగించారని గుర్తుచేశారు. ఆ భూములను అభివృద్ధి చేసి, కొంత భాగాన్ని తిరిగి రైతులకే ఇవ్వడం ద్వారా వారిని కోటీశ్వరులను చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో భూముల విలువ గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్నామని, మొత్తం 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పుతామని చంద్రబాబు ప్రకటించారు. అయితే, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని ఆయన పరోక్షంగా వైసీపీని విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.

# ఆ డబ్బులన్నీ ఎక్కడకు పోయాయో తెలియడం లేదు!

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన మే డే వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే తమ ప్రభుత్వం కొత్తగా రూ. 1.58 లక్షల కోట్లు రుణం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆరోపించారు. సుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్యాస్ సిలిండర్‌ను రూ. 500కే అందిస్తున్నామని, తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ. 8.15 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా ఎలా మారిందని ప్రశ్నించారు. రాష్ట్ర ఖజానా దివాలా తీస్తే, కేసీఆర్ కుటుంబానికి మాత్రం ఫామ్‌హౌస్‌లు, మీడియా సంస్థలు ఎలా సమకూరాయని ఆయన నిలదీశారు. నిరసన తెలిపే ప్రజాస్వామిక హక్కు కూడా లేకుండా ధర్నా చౌక్‌ను మూసివేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉందని వివరించారు. ప్రభుత్వానికి ప్రతినెలా సుమారు రూ. 18 వేల కోట్ల ఆదాయం వస్తుంటే, అందులో రూ. 6 వేల కోట్లు గత ప్రభుత్వ అప్పుల కిస్తీలకు, మరో రూ. 6 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలకే సరిపోతోందని తెలిపారు. రాష్ట్ర కనీస అవసరాలు తీరాలంటే నెలకు రూ. 22 వేల కోట్లు అవసరమని, ఇలాంటి పరిస్థితుల్లో కొత్త డిమాండ్లు రావడం సరికాదని అన్నారు. సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బకాయిలు కూడా గత ప్రభుత్వమే మిగిల్చిందని, ఆర్థిక వనరులు లేకున్నా అడ్డగోలుగా అప్పులు తెచ్చారని ఆరోపించారు. యువతకు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలు అందించేందుకు స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. తమ ప్రభుత్వం కూలిపోవాలని మాజీ సీఎం కేసీఆర్ రోజూ శాపనార్థాలు పెడుతున్నారని, అయితే పిల్లి శాపాలకు ఉట్టి తెగిపడదన్న విషయాన్ని ఆయన గుర్తుంచుకోవాలని రేవంత్ రెడ్డి హితవు పలికారు. కేసీఆర్‌ను 'కపట నాటక సూత్రధారి'గా అభివర్ణించిన సీఎం, ప్రజలు ఆయన మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దని హెచ్చరించారు. ఏమైనా సమస్యలుంటే కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుందామని ఆయన పేర్కొన్నారు.

## వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు వినియోగదారులకు కొంత ఊరటనిచ్చాయి. హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వ్యాపారాల్లో వినియోగించే 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాయి. అదే సమయంలో విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధరలను కూడా సవరించాయి. అయితే, ఇళ్లలో వాడే గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో ఎటువంటి మార్పు చేయలేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల్లో కదలికలకు అనుగుణంగా చమురు సంస్థలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. తాజా సవరణ ప్రకారం, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే ఒక్కో ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ. 14.50 మేర ధర తగ్గింది. ఈ తగ్గింపుతో హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య సంస్థల నిర్వహణ వ్యయం స్వల్పంగా తగ్గనుంది. కాగా, సాధారణ ప్రజలు ఇళ్లలో వినియోగించే 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ ధర యథాతథంగా కొనసాగుతుందని కంపెనీలు స్పష్టం చేశాయి. విమానయాన రంగానికి కూడా చమురు కంపెనీలు సానుకూల వార్తను అందించాయి. విమానాల్లో ఉపయోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరలను కూడా తగ్గించాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలోలీటర్ ఏటీఎఫ్ ధరపై 4.4 శాతం కోత విధించాయి. దీనివల్ల కిలోలీటర్‌కు రూ. 3,954 మేర ధర తగ్గింది. తాజా తగ్గింపుతో ఢిల్లీలో కిలోలీటర్ ఏటీఎఫ్ ధర రూ. 85,486.80కి చేరింది.ఏటీఎఫ్ ధరలు తగ్గడం ఇది వరుసగా రెండో నెల కావడం గమనార్హం. గత నెలలో, అంటే ఏప్రిల్ 1న కూడా చమురు కంపెనీలు ఏటీఎఫ్ ధరలను కిలోలీటర్‌పై 6.15 శాతం (రూ. 5,870) మేర తగ్గించాయి. వరుసగా రెండు నెలల పాటు ధరలు తగ్గడంతో విమానయాన సంస్థలకు కొంతమేర నిర్వహణ ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. ౦

## సైనిక శక్తి కోసం అత్యధికంగా ఖర్చు చేసే
## టాప్-10 దేశాలు ఇవే!.. భారత్ ఏ స్థానంలో ఉందంటే...!

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా దేశాలు తమ రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడంపై భారీగా దృష్టి సారిస్తున్నాయి. 2024 సంవత్సరానికి గాను స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రి) విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, ప్రపంచ సైనిక వ్యయం రికార్డు స్థాయిలో 2.44 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 6.8% అధికం కాగా, 2009 తర్వాత నమోదైన అత్యధిక వార్షిక పెరుగుదల ఇదే. ఈ జాబితాలో అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ కంట్రీ చైనా తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. అమెరికా 997 బిలియన్ డాలర్ల వ్యయంతో (ప్రపంచ వాటాలో 37%) అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ఇది ఆ దేశ జీడీపీలో 3.4 శాతానికి సమానం. 2023తో పోలిస్తే అమెరికా రక్షణ వ్యయం 5.7% పెరిగింది. చైనా 314 బిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో (ప్రపంచ వాటాలో 12%) రెండో స్థానంలో ఉంది. గత 30 ఏళ్లుగా చైనా సైనిక వ్యయం నిరంతరాయంగా పెరుగుతూనే ఉంది. ఉక్రెయిన్‌తో యుద్ధం కారణంగా రష్యా తన సైనిక వ్యయాన్ని గణనీయంగా పెంచింది. 149 బిలియన్ డాలర్ల (ప్రపంచ వాటాలో 5.5%) వ్యయంతో మూడో స్థానంలో నిలిచింది. ఇది రష్యా జీడీపీలో 7.1 శాతానికి సమానం. జర్మనీ 88.5 బిలియన్ డాలర్ల వ్యయంతో నాలుగో స్థానంలో ఉంది. భారత్ 86.1 బిలియన్ డాలర్ల (ప్రపంచ వాటాలో 3.2%) రక్షణ వ్యయంతో ప్రపంచంలో ఐదో స్థానంలో నిలిచింది. ఇది 2023తో పోలిస్తే 1.6% అధికం. గత దశాబ్ద కాలంలో (2015 నుంచి) భారత్ సైనిక వ్యయం 42% పెరిగినట్లు సిప్రి నివేదిక తెలిపింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుల్లో ఒకటైన భారత్, రక్షణ రంగంలో స్వదేశీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్త ఆయుధాల కొనుగోలు బడ్జెట్‌లో 75 శాతం 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకే కేటాయించడం ఇందుకు నిదర్శనమని సిప్రి పేర్కొంది. తర్వాతి స్థానాల్లో యునైటెడ్ కింగ్‌డమ్ (81.8 బిలియన్ డాలర్లు), సౌదీ అరేబియా (80.3 బిలియన్ డాలర్లు), ఉక్రెయిన్ (64.7 బిలియన్ డాలర్లు), ఫ్రాన్స్ (64.7 బిలియన్ డాలర్లు), జపాన్ (55.3 బిలియన్ డాలర్లు) నిలిచాయి. ఉక్రెయిన్ తన జీడీపీలో ఏకంగా 34% సైనిక వ్యయానికి కేటాయించడం గమనార్హం. జపాన్ సైనిక వ్యయంలో 21% పెరుగుదల నమోదు కావడం, 1952 తర్వాత ఇదే అత్యధిక వార్షిక పెరుగుదల అని నివేదిక తెలిపింది. పెరుగుతున్న ప్రపంచ ఉద్రిక్తతలు, యుద్ధాలు, భద్రతాపరమైన ఆందోళనలే ఈ భారీ సైనిక వ్యయానికి కారణమని సిప్రి విశ్లేషించింది.

## శ్రామికులందరికీ రూ. 3 లక్షల నుంచి
## రూ. 30 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం

మొదటి పేజి తరువాయి



ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, శ్రామికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఇకపై కార్మికులను 'కూలీలు' అని కాకుండా 'ఉపాధి శ్రామికులు' అని గౌరవంగా సంబోధించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే వారికే అత్యధిక గౌరవం దక్కాలని అన్నారు. 'డిగ్నిటీ ఆఫ్ లేబర్' అనేది చాలా ముఖ్యమని, కండలు కరిగించి పనిచేసే శ్రామికులు లేకపోతే దేశంలో ఎలాంటి ప్రగతి ఉండదని చెప్పారు. తాము ఓట్ల కోసం కాకుండా సేవా దృక్పథంతో పనిచేస్తున్నామని, మూగజీవాల దాహార్తిని తీర్చడానికి కూడా పంచాయతీరాజ్ శాఖ చర్యలు చేపట్టిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే శ్రామికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా, పని ప్రదేశంలో ప్రమాదవశాత్తూ మరణించిన ఉపాధి శ్రామికుడి కుటుంబానికి అందించే పరిహారాన్ని రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షలకు పెంచుతున్నట్లు కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, ఉపాధి శ్రామికులందరికీ రూ. 3 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల వేళల్లో మార్పులు సూచించారు. పనులను ఉదయం 11 గంటలలోపే ముగించాలని, అవసరమైతే సాయంత్రం 4 గంటల తర్వాత తిరిగి ప్రారంభించాలని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి శ్రామికుల కోసం ఏఎన్ఎంల సేవలు, ప్రాథమిక వైద్య సదుపాయాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ నిధులు కీలకమని పేర్కొంటూ, గత ఆర్థిక సంవత్సరంలో రూ. 10,669 కోట్లు ఖర్చు చేసినట్లు పవన్ వివరించారు. ఇందులో వేతనాలకే రూ. 6,190 కోట్లు కేటాయించామని, మిగిలిన నిధులతో 'పల్లె పండుగ'లో భాగంగా 21,564 గోకులాలు, 13,500 పశువుల తాగునీటి తొట్టెలు, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో 36 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం వంటి పనులు చేపట్టామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులన్నీ శ్రామికుల శ్రమ వల్లే సాధ్యమయ్యాయని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని తమ ప్రభుత్వానికి ఉపాధి శ్రామికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని, పనిచేసే వారికి అండగా నిలుస్తామని పవన్ కల్యాణ్ పునరుద్ఘాటించారు.

## మోదీ గారూ... ఈసారైనా అమరావతి కట్టేనా?
## లేక మళ్ళీ మట్టేనా?: షర్మిల

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం, విభజన హామీల అమలు విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైయస్ షర్మిల తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గతంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, అమరావతి మట్టిని ప్రధానికి బహుమతిగా పంపుతున్నట్లు ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. "ప్రధాని నరేంద్ర మోదీ గారూ, ఈసారైనా అమరావతి నిర్మాణం జరుగుతుందా? లేక మళ్లీ మట్టి మాత్రమేనా?" అంటూ షర్మిల సూటిగా ప్రశ్నించారు. పదేళ్ల క్రితం శంకుస్థాపన పేరుతో మట్టి తెచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల నోట్లో కొట్టారని, ఆశలపై నీళ్లు చల్లి వెళ్లారని ఆమె ఆరోపించారు. ఇప్పుడు రాజధాని పునఃశంకుస్థాపన పేరుతో వస్తున్న మోదీకి, గత హామీలను గుర్తు చేయడానికే ఈ అమరావతి మట్టిని బహుమతిగా పంపిస్తున్నామని షర్మిల తెలిపారు. ఈ మట్టిని చూసిన ప్రతిసారీ 2015 నాటి శంకుస్థాపనలో ఇచ్చిన హామీలను గుర్తు చేసుకోవాలని, పదేళ్లుగా జరిగిన జాప్యంపై ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆమె హితవు పలికారు. ప్రధాని మోదీ అమరావతి గడ్డపై అడుగుపెట్టే ముందు, ఇక్కడి మట్టి సాక్షిగా ప్రమాణం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. మరోసారి ఆంధ్రులను మోసం చేయబోనని ఆయన స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని గుర్తు చేసిన షర్మిల, ఆ బాధ్యతకు కట్టుబడి ఉంటానని, ఢిల్లీని మించిన రాజధానిని నిర్మిస్తానని ప్రధాని లిఖితపూర్వకంగా సంతకం చేసి ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రజలకు అప్పుల భారం వద్దని, రాజధాని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం బేషరతుగా రూ. 1.50 లక్షల కోట్లను మూడేళ్ల కాలంలో విడుదల చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. దీనిపై ప్రధాని మోదీ స్వయంగా ప్రకటన చేయాలని కోరారు. అదేవిధంగా, అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. గడిచిన పదేళ్లుగా అమలుకు నోచుకోని ఇతర విభజన హామీల అమలుపై కూడా ప్రధాని మోదీ స్పష్టత ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు.

## ఇదీ ఓ గెలుపేనా?: చంద్రబాబుపై జగన్ ఫైర్

మొదటి పేజి తరువాయి

గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పిఠాపురం, మార్కాపురం, కదిరి (గాండ్లపెంట), కుప్పం (రామకుప్పం) నియోజకవర్గాల నేతలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై ఆయన చర్చించారు.

స్థానిక ఎన్నికల్లో అక్రమాలే తార్కాణం

ఇటీవల జరిగిన కొన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ వ్యవహరించిన తీరు అప్రజాస్వామికంగా ఉందని జగన్ ఆరోపించారు. మెజారిటీ స్థానాలు వైఎస్సార్సీపీ గెలుచుకున్నా, అధికార దుర్వినియోగం, బెదిరింపులు, డబ్బు ప్రలోభాలతో టీడీపీ పదవులను కైవసం చేసుకుందని విమర్శించారు. "సత్యసాయి జిల్లా గాండ్లపెంటలో ఏడు ఎంపీటీసీలకు ఆరు వైసీపీ గెలిస్తే, బెదిరించి ఎంపీపీ పదవి లాక్కున్నారు. మార్కాపురంలో 15కు 15 మనమే గెలిచినా, సూట్‌కేసు రాజకీయాలతో ప్రలోభపెట్టారు. పిఠాపురం మున్సిపాలిటీలో 30 మందికి 26 మంది మన కౌన్సిలర్లే అయినా, వారిని భయభ్రాంతులకు గురిచేశారు" అని జగన్ ఉదహరించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైన కుప్పంలోనూ ఇదే దుస్థితి నెలకొందని ఆయన అన్నారు. "కుప్పం మున్సిపాలిటీలో 25 వార్డులకు 19 వైసీపీ గెలిస్తే, మా కౌన్సిలర్లను బెదిరించి, రూ. 50 లక్షలిచ్చి లాక్కుని ఛైర్మన్ పదవిని దక్కించుకున్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన వారే ఇలా చేస్తే ఎలా? బెదిరింపులు, ప్రలోభాలతో గెలిచారు... ఇది గెలుపా?" అని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థను సైతం టీడీపీ తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని, ఇంతటి ప్రతికూలతలోనూ నిలిచిన కార్యకర్తల ధైర్యాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. గతంలో కొన్ని కారణాల వల్ల కార్యకర్తలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయామని అంగీకరించిన జగన్, రాబోయే 'జగన్ 2.0'లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఈ దుర్మార్గపు పాలనకు త్వరలోనే చరమగీతం పాడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఇది నరేంద్రమోదీ ప్రభుత్వం..
## ఎవరినీ వదిలిపెట్టదు: అమిత్ షా హెచ్చరిక

న్యూఢిల్లీ : "పిరికితనంతో చాటుగా వచ్చి దాడి చేసి ఇది తమ గొప్ప విజయమని ఎవరైనా భావిస్తే ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వం. ఎవరినీ విడిచిపెట్టదు" అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరించారు.ఉగ్రవాదంపై పోరాటంలో కేవలం 140 కోట్ల మంది భారతీయులే కాకుండా యావత్ ప్రపంచం భారత్‌కు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. "ప్రపంచంలోని అన్ని దేశాలు సంఘటితంగా ఈ పోరాటంలో భారత ప్రజలతో నిలబడుతున్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు తమ పోరాటం ఆగదని అమిత్ షా పునరుద్ఘాటించారు. "ఈ దుశ్చర్యలకు పాల్పడిన వారికి కచ్చితంగా తగిన శిక్ష లభిస్తుంది" అని ఆయన హెచ్చరించారు.

## అమరావతిలో ప్రధాని మోదీ సభకు
# పొంచి ఉన్న వానగండం



**న్యూఢిల్లీ,:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేటి అమరావతి పర్యటనకు వర్షం రూపంలో ఆటంకం ఎదురయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించేందుకు ప్రధాని రానున్న నేపథ్యంలో, వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరిక అధికారుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ కార్యక్రమానికి లక్షల సంఖ్యలో ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్న తరుణంలో, వర్షం ముప్పు పొంచి ఉండటంతో యంత్రాంగం అప్రమత్తమైంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా ప్రధాని సభ జరగనున్న ప్రాంతంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ నేపథ్యంలో, ప్రధాని సభ నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న వీర పాండ్యన్ ఆధ్వర్యంలో మంత్రులు, ఉన్నతాధికారులు సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా, ఇటీవల తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనను దృష్టిలో ఉంచుకుని, భద్రతాపరమైన అంశాలకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. సభా ప్రాంగణంలో వర్షం కురిస్తే తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై విస్తృతంగా చర్చిస్తున్నారు. వర్షం కారణంగా ప్రజలు ఆందోళనకు గురై, ఒక్కసారిగా కదిలే ప్రయత్నం చేస్తే తొక్కిసలాట వంటి అవాంఛనీయ సంఘటనలు జరిగే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. దీనిని నివారించేందుకు ఎలాంటి వ్యూహాలు అనుసరించాలి, భద్రతా సిబ్బందిని ఎలా అప్రమత్తం చేయాలనే దానిపై సమావేశంలో కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

# మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం అందరి పై ఉంది : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : ప్రస్తుత పరిస్థితుల్లో మృత భాషగా మారుతున్న మన మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానికులు వేములపల్లి ఉమామహేశ్వరరావు (బోస్) తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన తెలుగు తల్లి విగ్రహాన్ని బుధవారం రాత్రి యార్లగడ్డ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే వారందరికీ తెలుగు తల్లి అమ్మలాంటిది అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలుగు తల్లి ఆత్మ



శోభించిందని పేర్కొన్నారు. విదేశీయులు సైతం మెచ్చుకున్న తెలుగు భాష ప్రస్తుతం కనుమరుగయ్యే పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతులు రాంనాథ్ కోవింద్, అబ్దుల్ కలాం, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులంతా మాతృభాషలోనే చదువుకుని అత్యున్నత శిఖరాలకు చేరుకున్నారని తెలియజేశారు. జపాన్, చైనా తదితర ప్రపంచంలోని చాలా దేశాల ప్రజలు మాతృభాషలోనే మాట్లాడుతారని కానీ మన తెలుగు వారు మాత్రం ఇంగ్లీషులో మాట్లాడటం బాధాకరమన్నారు. మాతృభాష ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి తెలుగుకు పూర్వం వచ్చేలా కృషి చేయాలని కోరారు. పాఠశాల లో తెలుగుతల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల్లో తెలుగు భాష పట్ల మమకారాన్ని పెంపొందిస్తుందని అభిప్రాయపడ్డారు. సొంత నిధులతో విగ్రహం ఏర్పాటు చేసిన బోస్ ను అభినందించారు. ఈ సందర్భంగా బృంద నృత్యం లో గిన్నిస్ బుక్ లో స్థానం సాధించిన లిఖిల సిరి, విభిన్న అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యార్లగడ్డ అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రమాదేవి, టిడిపి నాయకులు గూడవల్లి నరసయ్య, సర్నాల బాలాజీ, బొప్పన హరికృష్ణ, మాదల నాని బాబు, కోనేరు సందీప్, బండి నాని తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం : యార్లగడ్డ



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కులమత రాజకీయాలకతీతంగా సామాజిక పింఛన్లు అందజేస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామంలో గురువారం ఉదయం పింఛన్ లు పంపిణీ కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వెళ్లిన యార్లగడ్డ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు



తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన నిర్దిష్ట గడువులోగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల సొమ్మును పెంచిన సంగతి గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ప్రజలందరూ ఆయనకు అండగా ఉండాలని యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోకొల్లా ఆనంద్, గ్రామ సర్పంచ్ వరి శ్రీదేవి, నబిగాని కొండ, సాంబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ శీనివాసరావు (శుభోదయం నూస్): పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని, పిడుగురాళ్ల పట్టణంలోని 11వ వార్డుకు చెందిన వివిధ రకాల పెన్షన్ దారులకు పింఛన్లను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ గారు, మున్సిపల్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలోని వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొనటం జరిగింది.

# కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనం 'మే డే'





రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): కార్మికుడు తన చెమట చుక్కలను, రక్తం మాంసాలను కరిగించి పనిచేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతోందని, వారి శ్రమకు గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగ కార్మిక దినోత్సవం 'మే డే' కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తోందని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం 'మే డే' ను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు, కార్మికులు జెండాలను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. రెంటచింతలలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సగానికి సగం తొలగిస్తూ 8 పని దినాన్ని 12 గంటలుగా అమలుపరిచే కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. అలాగే కూటమి ప్రభుత్వం 60 సంవత్సరాలు నిండిన వారి కుటుంబ పోషణకు ఎటువంటి ఆధారం చూపకుండా, కనీసం 6 నెలల సమయం అయినా ఇవ్వకుండా వట్టి చేతులతో ఉపాధి కార్మికులను తొలగిస్తూ నిర్ణయం చేయటం దురదృష్టకరమన్నారు. మనం ఎంత అభివృద్ధి చెందినా దేశాభివృద్ధిలో భాగస్వాములైన కార్మికుల పట్ల ఎప్పుడూ చిన్నచూపు చూపకూడదని, టెక్నాలజీతో పనులు వేగంగా చేసుకోవచ్చుగానీ కార్మికులు తమ శ్రమతో చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయన్నారు. కార్మికులను గౌరవిస్తూ వారి శ్రమకు గుర్తింపు నిస్తూ బాసటగా నిలుస్తూ కార్మిక హక్కుల సాధన కోసం సీపీఐ పార్టీ నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తోందన్నారు. ఐక్యంగా ఉంటేనే కార్మిక సంఘాలు బలోపేతం అవుతాయని తద్వారా కేంద్ర, రాష్ట్రంలో కార్మిక హక్కులను సాధించగలమని తెలిపారు. అలాగే శ్రీ చైతన్య నాపరాయి లోడింగ్ అన్ లోడింగ్ క్వారీ వర్కర్ స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అధ్యక్షుడు మామిడి పెద్ద సామ్యేల్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకెళ్లదన్నారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ లో జరిగిన కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ సిబ్బంది జెండా ఆవిష్కరించారు. కాగా మండలంలోని సత్రశాల విద్యుత్ టెయిల్ పాండ్ ప్రాజెక్టులో, పరాశక్తి సిమెంట్ కర్మాగారంలో కార్మికులు ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు.

# నంద్యాల పట్టణంలో 25 సెంటర్లలో పతావిష్కరణ: ఏఐటీయూసీ.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): 139 వ మే డే సందర్భంగా మున్సిపల్ శానిటేషన్ కార్మికుల జండా ఆవిష్కరణ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు,మున్సిపల్ పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ జండా మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నిసా, ఆర్టీసీ స్వీపర్స్ యూనియన్,సంజీవనగర్ గేట్ ఆటో స్టాండ్ యూనియన్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి సుంకయ్య,ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ జెండా ఉమ్మడి జిల్లా ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి మురళీధర్, షావెంజర్స్ యూనియన్ జండా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్. బొమ్మల సత్రం ఆటో యూనియన్ జెండా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగ రాముడు. ఒంటెద్దు బండ్ల యూనియన్ జండా ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. కేశవరెడ్డి స్కూల్ ఆటో యూనియన్ జెండా ఎఐటియుసి పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు. దేవ నగర్ మసీదు సెంటర్ ఆటో స్టాండ్ జెండా సీనియర్ కామ్రేడ్ సలాం ఖాన్. మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జెండా పి సుశీలమ్మ ఎగురవేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి సుంకయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 139 వ మే డే ను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అని పేర్కొన్నారు.నాడు బ్రిటిష్ వారిపై పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని ఇప్పటి బిజెపి ప్రభుత్వం నీరుగారిసి మరలా కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుంది 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు కోడ్లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ దాని అనుబంధ సంఘాల నాయకులు సుబ్బరాయుడు,రంజిత్, ప్రతాప్,శివరాముడు,ఓబులేసు,మస్తాన్,మద్దయ్య, దానం ఆర్ఎస్ రావు, సుంకన్న, రమేష్,అనంతయ్య,గులాబ్,తులసమ్మ,సింహా ద్రి,ప్రసాద్,శ్యాంప్రసాద్,సుబ్బరాయుడు,బాలస్వామి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లి గ్రామంలో కార్మికుల మేడే దినోత్సవ కార్యక్రమం




నూజివీడు ప్రతినిధి మే 1 శుభోదయం న్యూస్: నూజివీడుమండలంలో పోతురెడ్డి పల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తి దారులు యూనియన్ ఆధ్వర్యంలో బుక్యా రంగా మండల కోఆర్డినేటర్ ఎపి వి వి యు ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయశ్రీ ముసునూరి మండలం కోఆర్డినేటర్ , రేఖ బాపులపాడు మండలం కోఆర్డినేటర్ ,హాజరు కావడం జరిగింది. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున కూలి మరియు అన్ని రంగాలలో పనిచేస్తున్న కూలీలను కలుపుకొని మొత్తం 80 మంది కూలీలతో మెయిన్ రోడ్ నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు కార్మికుల సమస్యల తో కూడిన నినాదాలతో నినాదాలు చేసుకుంటూ పెద్ద ఎత్తున ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుక్యా రంగా ఈవిధంగా మాట్లాడుతూ మనదేశములో 93 శాతం మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. వీరు దేశ ఆర్థిక అభివృద్ధి ఆదాయ వనరులను సమకూర్చే కూలీలుగా ఉన్నారు 50 కోట్లకు పైగా ఉన్న వీరులో అత్యధికులు రోజుకు 200 రూపాయలు కంటే తక్కువ సంపాదన తో జీవిస్తున్నారు అయితే వీరి కోసం ప్రభుత్వము ఆనాటి నుండి నేటి వరకు చట్టబద్ధత గల ఎలాంటి సామాజిక భద్రతను కల్పించడం లేదు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది ఇప్పటివరకు ఈ దేశ ప్రగతి వ్యవసాయ రంగంపై ఆధారంగానే జరిగిందనేది నిర్విదాంశమువ్యవసాయ రంగంలో కూలి పని నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటూ జీవిస్తున్న భూమిలేని కూలీలు మిగిలిపోయారు. దళితులు ఆదివాసులు సంక్షేమ పథకాల వైపు చూసి నిరాశకు గురై ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా ఇప్పటివరకు కడనిరుపేదలగానేమిగిలిపోయారు. అందువలన మేడే కార్యక్రమం పురస్కరించుకొని కూలీలు కొన్ని డిమాండ్ చేయడం జరిగింది. భూమిలేని బడుగు బలహీన వర్గాలకు , ఆదివాసులు, చెంచులు , కూలి పని అమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటూనరు. 1భూమిలేని కూలి కుటుంబాలను గుర్తించి ప్రతి కుటుంబానికి 5 ఎకరాలు వ్యవసాయ భూమి ఇవ్వాలి2 సీడ్ కూరగాయల విత్తనోత్పత్తి తోటలో పనిచేస్తున్న కూలీలను నైపుణ్యత కలిగిన కూలీలుగా గుర్తించాలి. 3 కూరగాయల విత్తనోత్పత్తి తోటలో పనిచేస్తున్న కూలీలకు రసాయనిక మందుల బారిన పడి అనారోగ్యాన్ని గురి కాకుండా వారికి రక్షణ దుస్తులు ,బ్లౌజులు , చేతులు కడుక్కోవడానికి సబ్బులు , ప్రథమ చికిత్స పెట్టే, పడటానికి మంచినీటి సౌకర్యం కల్పించాలి4 7%ష్ట్ర% పే కమిషన్ సర్వే ఆధారంగా వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేస్తున్న కూలీలకు ఒక రోజు కూలి స్త్రీ పురుషులకు సమాన వేతనాలు 850 రూపాయలు ఇవ్వాలి. 5 కూలీలను కార్మిక కోడ్ చట్టంలో నమోదు చేయాలి. 6 వ్యవసాయ అనుబంధ రంగాలలో పనిచేస్తున్న మహిళ కూలీలు ప్రసూతి ప్రయోజనం కింద నెలకు 10,000 చొప్పున 5 నెలలకు 50 వేల రూపాయలు ఇవ్వాలి. 7 కూలి పని చేసి శక్తి నశించిపోయిన వయసు పైబడిన వారిని గుర్తించి నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి. 8 ఇల్లు ఉండి ఇల్లు నిర్మించుకోలేని స్థాయిలో ఉన్నవారు కు మరియు పూర్తిగా ఇంటి స్థలము లేదు ఇల్లు నిర్మాణం లేదు చేసుకోలేని స్థాయిలో ఉన్నవారికి ప్రభుత్వం తక్షణమే ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించాలి ఉచితముగా 9 స్త్రీల పైన జరుగుతున్న దాడులు 10 సంవత్సరాల వయసు నుండి 80 సంవత్సరాల వయసు మహిళలపై లైంగిక వేధింపులు అత్యాచారాలు, మానభంగాలు, చేస్తున్న వారిని ,చట్టం ప్రకారంగా శిక్షించాలి. 11 ఉపాధి పథకంలో పని చేసిన కూలీలకు వారం రోజుల్లోపే కూలి డబ్బులు ఇవ్వాలి 12 ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఉచితంగా పారా గడపార గంప పని వద్ద సౌకర్యాలు నిమిత్తము అన్ని కల్పించాలి13 కుటుంబానికి జాబ్ కార్డు కాకుండా వ్యక్తిగత జాబ్ కార్డు ఒక్కరకు ఇచ్చి 200 రోజులు పని కల్పించాలి 14 పాదం పథకంలో పని వద్ద సౌకర్యాలు నీరు నీడ ఆయా ప్రథమ చికిత్స మరియు పారా గడపార గంప ఈ వస్తువులు ఉచితంగా ఇంతకుముందు ఇచ్చేటివి ఇప్పుడు ఇవ్వడం లేదు ఇవ్వాలి. ఈ హామీలు ప్రభుత్వం వెంటనేఅమలు చేయాలని కోరుతున్నారు.

# ప్రధాని మోడీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరండి : హోంమంత్రి అనిత



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ – సురేష్ (శుభోదయం న్యూస్) : రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్న దేశ ప్రధాని మోడీ బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిగా ప్రజలు తరలి రావాలని హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై గురువారం ఉదయం విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలోని టిడిపి కార్యాలయంలో కూటమి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హోం మంత్రి మాట్లాడుతూ మే రెండవ తేదీ అమరావతిలో జరిగే ప్రధాని కార్యక్రమానికి 5 లక్షల మందికి పైగా ప్రజల తరలివస్తారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. గతంలో ప్రధాని మోడీ చేతుల మీదుగా



శంకుస్థాపన జరిగిన అమరావతి ని తదుపరి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టడంతో మరోసారి అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించాల్సి వస్తుందన్నారు. ప్రపంచ దేశాల్లో మేటి రాజధానిగా నిలవాల్సిన అమరావతిని వైసీపీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో కక్షపూరితంగా వ్యవహరించి నాశనం చేసిందని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వ విధ్వంసానికి విసుగెత్తిన ప్రజలు చరిత్రలో తిరుగులేని మెజార్టీతో కూటమిన్ అధికారంలోకి తీసుకొచ్చారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి అమరావతి పనులను గాడిలో పెట్టిందన్నారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రెండేళ్లలో అమరావతిని పూర్తి చేస్తామని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎన్ని కేసులు పెట్టిన మళ్లీ తెలుగు దేశం పార్టీకే అధికారాన్ని పట్టం కట్టారన్నారు. అమరావతి వస్తున్న ప్రధానికి ప్రజలు ఘన స్వాగతం పలకటం ద్వారా కృతజ్ఞతలు తెలపాలని కోరారు. ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి సుమారు 20వేల మందికి పైగా ప్రజలు ప్రధాని సభకు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. అమరావతి నిర్మాణం పూర్తయితే రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు రావడంతో పాటు పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఇటీవల నామినేటెడ్ కోటాలో పదవి పొందిన గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ చైర్మన్ శ్రీ వడ్రాణం హరిబాబు నాయుడు గారిని ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యార్లగడ్డ వెంకట్రావు గారు మరియు ఏపీ హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత గారు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్రాణం హరిబాబు నాయుడు, చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, గొడ్డళ్ల చిన్నరమారావు, దయాల రాజేశ్వర రావు, మూల్పూరి సాయి కళ్యాణి, ఆళ్ల గోపాల కృష్ణా, పొదిలి దుర్గారావు, బోడపాటి రవి, బొప్పన హరికృష్ణ, బండి వెంకట్రావు (నాని), గూడపాటి దుర్గాప్రసాద్, పొదిలి లలిత, నబీగాని కొండయ్య, గండికోట సీతయ్య, సాంబు, కొల్లా ఆనంద్, పట్టపు చంటి, నెక్కంటి శ్రీదేవి, సొంగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాభినందనలు బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట, మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్):బుధవారం రోజున తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పదవ తరగతి ఫలితాలను విడుదల చేసిన నెపద్యంలో ములుగు నియోజకవర్గంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇదే స్ఫూర్తితో ఉన్నత చదువులలో కూడా అద్భుతంగా రాణించాలని కోరుతూ ఇంకా కష్టపడి పైచదువుల్లో మరింతగా రాణించాలని ఫెయిల్ అయిన వారు కూడా అధైర్యపడకుండ ఇంకా కష్టపడి మళ్ళీ పట్టుదలతో శ్రమించి విజయం సాధించాలని జీవిత ప్రయాణంలో ఒకొక్కసారి క్రింద పడటంలో తప్పు లేదు, కానీ క్రింద పడిన వెంటనే ధైర్యంతో మళ్ళీ నిలబడకపోవడమే తప్పు అని గ్రహించి ముందుకు సాగాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులుకాకులమర్రి లక్ష్మణ్ బాబు.

# ఘనంగా కార్మికుల దినోత్సవం



శుభోదయం న్యూస్, సంగెం: మండలంలోని లోహిత సెంటర్లో మేడే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హమాలీ సంఘం అధ్యక్షులు బొమ్మెర ఉప్పలయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి మేడే దినోత్సవం, కార్మికుల ఐక్యతను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ కార్మికులు 8 గంటల పని విధానాన్ని సాధించి నేటితో 139 సంవత్సరాలు మే ఒకటో తారీఖున రిక్రియేషన్ విధానాన్ని సాధించుకొని మే ఒకటో తారీకున మే డేను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులందరూ ఒకరికొకరు మే డే కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ వారి యొక్క ఐక్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ల్యాదల్ల పురుషోత్తం, ల్యాదల్ల రవి, బొడ్డు రాజు, బొమ్మెర నగేష్, రాయపురం సమ్మయ్య, రడపాక శ్రీకాంత్, ల్యాదల్ల యాదగిరి, బొమ్మెర సంజీవ, మంద ఉప్పలయ్య, రమేష్, సునీల్, వరుణ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## : సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు!



టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- టంగుటూరు సిఐటియు ఆధ్వర్యంలో పలుచోట్ల 139వ మేడే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక పంచాయతీ కార్యాలయం టోల్ ప్లాజా వద్ద ఎర్రజెండాలను ఎగురవేయడం జరిగింది. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి శ్రీనివాస్ మోజెస్ ఈవో హరిబాబు మక్కెన కోటేశ్వరావు పంచాయతీ కార్మికులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా టంగుటూరుకు సమీప టోల్ ప్లాజా వద్ద జరిగిన ఎర్రజెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాము తిరుమలరావు మోజెస్ కాశీ మల్లేష్ టోల్ ప్లాజా కార్మికులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి - కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్) : యర్రగొండపాలెంలో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయం ముందు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మాజీ నాయకులు జపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అనేకమంది అమరవీరుల ప్రాణాల బలిదానం పనిగంటలు సాధించుకున్న దినం మే డే అని అన్నారు. అంత కష్టపడి సాధించుకున్న కార్మిక హక్కులను నేడు బిజెపి హరిస్తుందని అన్నారు. పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికుల తో 16 నుంచి 18 గంటల పాటు శ్రమ చేయిస్తూ కార్మికుని శ్రమను నిలువుదోపిడీ చేస్తూ పని దగ్గర కనీస సౌకర్యాలు కూడా లేకుండా పని చేయించుకునే వారని దానికి వ్యతిరేకంగా జరిగిన పోరాట ఫలితంగా మే డే అని అన్నారు. ప్రపంచ కార్మికుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ఐక్యతతో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక, వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య, ఎస్కే పీరా, అన్వర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం!




టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- 139వ మేడే దినోత్సవం సందర్భంగా టంగుటూరు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మేడే కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా స్థానిక అంబేద్కర్ నగర్ లోని మాజీ శాసనసభ్యులు దివంగత నేత కామ్రేడ్ కసుకుర్తి మాలకొండయ్య విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. తదనంతరం ర్యాలీగా బయలుదేరి ట్రంక్ రోడ్లోని రిక్షా కార్మికుల సెంటర్లో ఎర్రజెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తదనంతరం మేడే యొక్క ప్రాముఖ్యత గురించి వక్తలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిక్షా కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు టీ ప్రభాకర్ రావు వీరారెడ్డి ఎంకే బేగ్ నరసింహారావు పేరయ్య భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఉచిత వేసవి శిక్షణ కార్యక్రమములు



దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ) ప్రకాశం జిల్లా వెద దోర్నాల మండలంశాఖా గ్రంధాలయం దోర్నాల నందు తేదీ 1.5.2025 న ఉచిత వేసవి శిక్షణ కార్యక్రమములు గ్రంథ పాలకుడు డి వెంకటసుబ్బారెడ్డి గారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మొదటగా పుస్తకములు చదివించి వారు చదివిన కథను వినిపించడం జరిగినది తదుపరి ఫ్యాకల్టీ ఎల్ శివ మంజుల మేడం గారు స్పోకెన్ ఇంగ్లీష్ చెప్పడం జరిగింది వారు ఒక్కొక్క విద్యార్థిని లేపి కొన్ని ప్రశ్నలు అడిగి వారి నుండి జవాబులు తీసుకొని ఇంకా బాగా నేర్చుకోవాలి అని చెప్పడం జరిగింది. ఈరోజు విద్యార్థిని విద్యార్థులు 30 మంది పాల్గొనడం జరిగింది ఇందులో 4 సభ్యతములో తీసుకోవడం జరిగింది ఈ ఉచిత వేసవి శిక్షణ తరగతులను అందరూ బాగా వినియోగించుకొని మేము ఇక్కడ నేర్పినటువంటివి నేర్చుకోనగలరని గ్రంథ పాలకుడు డి వెంకటసుబ్బారెడ్డి గారు తెలియజేయడం జరిగినది ఇందులో భాగముగా ప్రతిరోజు ఎక్కువమంది విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని తెలపడం జరిగినది

## పామూరు మండలం దొడ్డావెంకటపల్లె గ్రామంలో భోగ్యం నాగేశ్వరరావు కుమార్తె చందన వెడ్స్ మణికంఠ



పామూరు మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కళ్యాణ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన వైయస్ఆర్ సీపీ పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి,రాష్ట్ర వైసీపీ గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భోగ్యం నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మీ, గడ్డి వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి జనార్దన్ రెడ్డి, గడ్డి చిన తిరుపతయ్య, భోగ్యం బాల చంద్ర, రేగలగడ్డ నాగరాజు, కోటపాటి చిన మాల కొండయ్య, ఆవుల రామకృష్ణ, తలుపుల సుశీల, తలుపుల మాల్యాద్రి, భోగ్యం హరిబాబు, గడ్డి వెంకట నరసయ్య, గడ్డి మహా లక్ష్మయ్య, గడ్డి మోహన్ బాబు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## మోడీకి ఘన స్వాగతం పలుకుదాం అమరావతి శంకుస్థాపనలో భాగం అవుదాం బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య



పామూరు మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ప్రధానమంత్రి మోడీ గారి అమరావతి పర్యటన సన్నాహక సమావేశం బిజెపి కనిగిరి నియోజకవర్గం కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య గారి అధ్యక్షతన ఈరోజు ఉదయం 11 గంటలకు పామూరు బిజెపి స్థానిక కార్యాలయంలో బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకు 02-05-2025 న రేపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగు ప్రధానమంత్రి గారి పర్యటన. అమరావతిలో జరగబోవు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని పునః ప్రారంభ కార్యక్రమానికి సందర్భంగా ముఖ్యఅతిథిగా గౌరవ ప్రధాన మంత్రివర్యులు శ్రీ నరేంద్ర మోడీ గారు హాజరవుతున్నారు. అమరావతి లో జరిగే మీటింగ్ కు కనిగిరి నియోజకవర్గం లోని అన్ని మండల అధ్యక్షులు నాయకులు, వారి వారి సొంత వాహనములు లేక ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో బస్సులు ఏర్పాటు చేస్తున్నారు. కావున మోడీ గారి సభకు అత్యధికంగా విచ్చేసి సభను జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది... ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను, పెరమన విజయకుమార్ ఆచారి, మండల ప్రధాన కార్యదర్శి సింగరాజు శివకృష్ణ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు ద్రోణాదుల వెంకటచరణ్, మండల కార్యదర్శి పాడే అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏజీఎం సర్వసభ్య సమావేశం నిర్వహించిన.... ధాత్రి ఫెడ్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్




పామూరు మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు గోస్ట్ కల్యాణ మండపంలో లో ధాత్రి ఫెడ్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్(%టజూశీ%) వారి ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమనకు ముఖ్య అతిధులుగా శ్రీ జలగం కుమారస్వామి గారు మాట్లాడుతూ కందుల ప్రాసెసింగ్ యూనిట్ పెట్టి ప్యాకింగ్ చేసి అమ్మడం



మరియూ రైతులు పండించిన పంటలకు ఎక్కువ గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రణాళిక తయారు చేయడం, పురుగుమందులు, అమ్మడంవలన వచ్చిన ఆదాయం రైతులకి వస్తుంది అని వివరించారు. ఛైర్మెన్ సోల్లెటి బాబుగారు మాట్లాడుతూ అందరూ కలిసి కంపెనీ అభివృద్ధి కి సహకరించాలి, ఈ కంపెనీ మన అందరిదీ మనం అందరం ఒక కుటుంబం లాంటి వాళ్ళమీ కాబట్టి అందరూ కష్ట పడి కంపెనీ ని అభివృద్ధి చేద్దాము అని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొల్లేటి. బాబురావు, యక్కంటి. బాబురావు, గుంటక. జైపాల్ రెడ్డి, కోలనీడు. రామకృష్ణ, పూలవర్తి.వరలక్ష్మి,కోడురి.ప్రభాకర్, సేగు, కృష్ణయ్య. ఆర్కే, రామకృష్ణ. బుసి, మౌలాలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భోగ్యం వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ




పామూరు మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం దొడ్డ వెంకటపల్లె గ్రామంలో రోగ్యం నాగేశ్వరరావు కుమార్తె చందన మణికంఠ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు గట్ల. కొండారెడ్డి, కావేరి రసూల్ , నల్ల బోతుల చెన్న, టిడిపి నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో డి.వడ్డిపల్లి పంచాయితీలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్




వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందని డక్కిలి పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ డి.బిందు ప్రియాంక తెలిపారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం డక్కిలి మండలం డక్కిలి పిహెచ్ సిలోని డి.వడ్డిపల్లి, గ్రామంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.పింక్ బస్సుల క్యాంపులు జరిగే ప్రదేశాలుమే 5న దగ్గవోలు, సంగనపల్లి.-మే 8న లింగసముద్రం, శ్రీపురం.- మే 12న మాధవాయపాళెం, తీర్థంపాడు.మే 15న మోపూరు, వెలికల్లు.మే 19న నాగవోలు, వెంబులూరుమే 22న పాలుగోడు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య భాను, డాక్టర్ హరిత, సర్పంచ్ వేపమాను చెంచమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతమాను వెంకటపతి ఎంపీటీసీ సమాధి చెంచయ్య పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు వి.యువరాజు, రాములు, ఏఎన్ఎంలు సునంద, మంజుల, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్ధవటంలో ఘనంగా మేడే కార్యక్రమం




సిద్ధవటం, మండల విలేఖరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు అనగా మే డే 1.05.2025 సంవత్సరం 139 వ మే డే కార్మికుల దినోత్సవం సందర్భంగా పడిగ సురేష్ బాబు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగినది. సురేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ వాళ్లకు రావలసిన హక్కులను పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అలాగే రాష్ట్ర ప్రభుత్వం రెండు కలిసి కార్మికులకు రావలసిన బకాయిలు ఎక్కువగా ఎక్కువ పని గంటలు పెట్టుబడిదారులకు అనుకూలంగా పనిచేస్తుంది. అలాగే కార్మిక చట్టాలు చట్టాలను ఉల్లంఘించడానికి ప్రయత్నిస్తున్నారు. లేబర్ కోర్టు విరుద్ధంగా చట్టాలను అమలు చేస్తున్నారు. అలా చేస్తే కార్మికులందరూ ఏకమై పోరాటాలకు సిద్ధమవుతారని తెలియజేస్తున్నా %శీ%. కడప జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి మాట్లాడుతూ గ్రామ సేవకులకు తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు. ప్రభుత్వాలు గ్రామ సేవకుల గురించి ఇంతవరకు పట్టించుకోవడం లేదు. వారు తక్కువ వేతనాలతో ఇప్పుడు ధరలు ఆకాశం నింపుతున్నాయి ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి వారికి వేతనాలు పెంపుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. 2018 వ సంవత్సరం నుంచి డిఏ ఇంతవరకు జీతములో కలపడం లేదు. ఇప్పటికైనా స్పందించి జీవితంలో డి ఎ కలిపి వేతనం వేతనంతో పాటు పే స్కేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము. కడప జిల్లా కెవిపిఎస్. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఎం గంగాధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు వర్గీకరణ ప్రవేశపెట్టడం సరైన పద్ధతి కాదని తెలియజేస్తున్న మరి గత బ్రిటిష్ పాలన నుంచి మనకు స్వతంత్రము వచ్చిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు బడుగు బలహీన వర్గాల అనాగరిక కులాల గురించి దేశ వ్యాప్తంగా తిరిగి దళితులు వారి వివక్షల%శ్రీ% పరిశీలించి చట్టాలు రిజర్వేషన్లు అమలు చేసి ఉన్నారు. అయితే ఆ చట్టాలలో మార్చాలని కుల విభజనలో చేయడం సరైన పద్ధతి కాదని తెలియజేస్తున్న. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు అరుణకుమారి మాట్లాడుతూ కార్మికులు కార్మికుల చట్టాలను మార్చాలని చూస్తే కార్మికులు ఏకమై పోరాటాలు చేస్తామని తెలియజేస్తున్న అలాగే మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు కార్మికుల అందరం ఏకమై విజయవంతం చేయాలని కోరుచున్నాము. ఆటో యూనియన్ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు గ్రామ సేవకులు అమాలీలు ఆశా వర్కర్లు . బి వెంకటేశ్వర్లు రమణ సూర్యనారాయణ శ్రీనివాసులు వెంకటయ్య షబ్బీర్ సుబ్బమ్మ సరోజమ్మ గోపాలమ్మ అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా మేడే ఉత్సవాలు సిఐటియు






వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా సిఐటి అనుబంధ సంఘాలు భవన కార్మిక సంఘం, హమాలి కార్మిక సంఘం,గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్,లారీ ఆటో ట్రాన్స్పోర్ట్ రంగాల ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ మే1వ తేదీ అంతర్జాతీయ కార్మికుల పండుగగా జరుపుకుంటున్నారనిఅన్నారు. కార్మికులు రోజుకు 12 నుంచి 16 గంటల పని విధానం వద్దని రోజుకి ఎనిమిది గంటల పని విధానం కావాలని అమెరికాలోని చికాగో నగరంలో వేలాదిమంది కార్మికులు సమ్మె చేసి 8 గంటల పని దినాన్ని పోరాడి సాధించుకున్న రోజు మే1వ తేదీ అని అన్నారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులసాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కాలరాస్తూ12 గంటల పని విధానాలు ముందుకు తీసుకొస్తుంది అని విమర్శించారు. మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్ట సవరణ రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడలనుతీసుకొచ్చిందని దీనివల్ల కార్మికుల సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, సమాన పనికి సమాన వేతనం కార్మికులు అడిగే హక్కు లేకుండా చేస్తుందని దీనిపై ఆందోళనలు నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాదా రపు మల్లేశం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కార్యదర్శి కొండే నరసింహ,రాములు, ఎడవెల్లి ఎల్లమ్మయ్య, హమాలి సంఘం నాయకులు,జన్ని జంగయ్య,సింగరపు,వెంకటేష్,బీరప్ప, శంకర్,ఊక్కుర్తి స్వామి వలయ్య,నర్సింహా, సత్తయ్య,నవీన్, మల్లేశం,రాజు,లక్ష్మమ్మరాధిక,రేణుక,లలిత, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన మెరుగు పాపమ్మ చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు,వారి యొక్క కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రామ ప్రముఖులు,గ్రామ పెద్దలు ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేయించుకొని మంచి ఫలితాలు పొందండి: ఏవో స్వప్నిక.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం సాంబవరం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి స్వప్నిక ఆధ్వర్యంలో మట్టి నమూనా సేకరణ నిర్వహించారు. భూసార పరీక్షలు చేయించుకొని వాటి ఫలితాలు ఆధారంగా పంటలు సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందన్నారు. భూసార పరీక్షల ద్వారా వ్యవసాయ క్షేత్రాల్లోని నత్రజని, భాస్వరం, పొటాష్ లభ్యత తెలుసుకోవచ్చని, తద్వారా తగిన మోతాదులో ఎరువులు వినియోగించవచ్చని ఏవో సూచించారు. ప్రస్తుతం మండలంలో రబి పంటలు కోతలు ముగిసాయి. కావున వేసవిలో భూములు ఖాళీగా ఉన్నందున భూసార పరీక్షలకు ఇది సరైన సమయమని ఏవో తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకోవాలని క్షేత్రస్థాయిలో సిబ్బందికి రైతులకు మట్టి నమూనాలకును ఎలా సేకరించాలన్న విషయం వివరించారు. వరిలాంటి పంటలకు 15 సెంటీమీటర్ల లోతు వరకు మిరప, వాణిజ్య పంటలకైతే 30 లోతు వరకు మట్టి సేకరించాలన్నారు . మట్టి పరీక్షలు చేయించుకోవాలన్న రైతులు రైతు సేవ కేంద్రానికి వెళ్లి సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రామకృష్ణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఝాన్సీ ,రైతులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను హరిస్తున్న మోది సిపిఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కాలరాస్తున్నారని కార్యదర్శి పెద్దు వాసుదేవరావు విమర్శించారు గురువారం మేడే సదర్భంగా గన్నవరం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. బుద్ద వరం కామ్రేడ్ చింతపల్లి పాపారావు స్తూపం వద్ద కామ్రేడ్ ముద్దరబోయిన వెంకటేశ్వరవు, దావాజీగూడెం కామ్రేడ్ గొంది వెంకటేశ్వరవు స్తూపం వద్ద కామ్రేడ్ ముక్కామల ఉమామహేశ్వరవు అల్లాపురం పామర్తి సుబ్బారావు స్తూపం వద్ద కామ్రేడ్ బండారు లక్ష్మయ్య, కొలుసు రాఘవులు స్తూపం వద్ద కామ్రేడ్ నందం బసశ్వరవు, దావాజీగూడెం కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు స్తూపం వద్ద కామ్రేడ్ కాట్రగడ్డ రామ చంద్ర జోషి,కొసరాజు శివరామకృష్ణ స్తూపం వద్ద మంచికంటి సాంబయ్య, రాజీవ్ కాలనిలో కామ్రేడ్ కంభంపాటి వెంకటరత్నం స్తూపం వద్ద కామ్రేడ్ కట్టావరపు విజయరావు, సుబ్బారావు నగర్ లో కామ్రేడ్ కంభంపాటి రాం బ్రమ్మం స్తూపంవద్ద కామ్రేడ్ పి శంకరావు, గన్నవరం సీపీఐ కార్యాలయం పై కామ్రేడ్ కాట్రగడ్డ రామచంద్ర జోషి, అమరవీరులకు జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరవు, కాట్రగడ్డ రామచంద్ర జోషి,పెద్దు రామకృష్ణా,మంచికంటి సాంబయ్య, నూతక్కి మోహనరావు సర్పంచి బడుగు బాలమ్మా, మరియదాసు, నూతక్కి మోహనరావు, పి శంకరవు, నందం బశే శ్వరవు, కట్టవరపు విజయరావు, పి శంకరా వు,కట్టవరపు బెనర్జీ చాగంటిపాటి భవాని ప్రసాద్ చాగంటిపాటి అశోక్ కుమార్, గోగం దన బాబుఏ ఐ ఎస్ యఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాపులపాడు మండలంలో గ్రామ గ్రామీణ మేడే వేడుకలు



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) :మేడే సందర్భంగా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామం లో సిఐటీయ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించిన సిపియం నాయకులు బేతా శ్రీనివాసరావు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు,, పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వివిధ పనుల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.హనుమాన్ మానవతా ఆధ్వర్యంలో మే డే కార్మిక దినోత్సవము సందర్భంగా మానవతా హనుమాన్ జంక్షన్ కార్యాలయంలో మేడే వేడుకలు నిర్వహించి హనుమాన్ జంక్షన్ కు చెందిన సెంట్రింగ్ మేస్త్రి రాజనాల సురేష్ ని సన్మానించిన మానవతా సిబ్బంది. ఈ సందర్భంగా మానవతా రాష్ట్ర కన్వీనర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరావు మాట్లాడుతూ కార్మిక శక్తి వర్ధిల్లాలని, అట్టడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందాలని అన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి నాయకులు ఖాజారంతుల్లా, హాజీ గౌస్



పామూరు మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పామూరు పట్టణ టిడిపి నాయకులు ఖాజా రంతుల్లా, హాజీ గౌస్. గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొబీన మౌలాలి, ఫత్తు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ చేసిన మోపాడు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య




పామూరు, మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం ఖమ్మందిన గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా మోపాడు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య గురువారం పింఛన్ల పంపిణీ చేశారు ముందే కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశామన్నారు ఉదయం గంటలకే సచివాలయం సిబ్బందితో కలిసి 90% పింఛన్లు పంపిణీ చేశామన్నారు వృద్ధాప్య వితంతు పింఛన్దారులకు 4000 వికలాంగులకు 6000 అందించారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది దుద్దుకూరు శ్రీనివాసులు, పోక గీత, కొండా వెంకటేశ్వర్లు, పొన్నగంటి మాల్యాద్రి, గొల్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల త్యాగాల ప్రతిఫలమే మే డే బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : తమ న్యాయమైన హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న కార్మికుల త్యాగాల ప్రతిఫలమే మే డే అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు పేర్కొన్నారు.తమ ప్రాణాలను త్యాగం చేసి, కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టినందుకు గుర్తుగా జరుపుకునే అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు స్థానిక పూసల వీధి కూడలిలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఆధ్వర్యంలో కార్మికుల త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి, అనంతరం పలువురు కార్మికుల సమక్షంలో అంబలి పంపిణీ చేశారు.కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని నినదిస్తూ 1886, మే 1 న షికాగో నగరంలో కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్‌లో ప్రదర్శన నిర్వహించారు. దురదృష్టవశాత్తు ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోవడం, తదనంతరం కార్మిక సంఘాలు కోరిన విధంగానే ఎనిమిది గంటల పని విధానాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.ఎంతోమంది ప్రాణత్యాగాల ఫలితంగా కార్మికులు సాధించిన ఎనిమిది గంటల పని విధానం విజయానికి గుర్తుగా, పోరాటం ప్రారంభించిన తొలి రోజైన మే డే ను అంతర్జాతీయ కార్మికుల దినోత్సవంగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కార్మిక లోకానికి ఎటువంటి ఇబ్బందులు ఎదురైన తక్షణమే స్పందించి, వాటిని గంటల వ్యవధిలో పరిష్కరించి, వారి జీవితానికి భరోసా ఇవ్వటానికి అనేక సంస్కరణలు చేపట్టాడని కొనియాడారు.సంఘటిత రంగంలోనే కాకుండా, అసంఘటిత రంగంలోని కార్మికులకు విద్య, వైద్య మరియు ప్రమాద భీమా వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, కార్మికుల జీవితాలలో చంద్రబాబు నాయుడు గారు వెలుగులు నింపుతున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు నాయకుడు రావిళ్ళ మునిరాజా నాయుడు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, గిరిజన విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు సుబ్బయ్య, శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, సీనియర్ నాయకులు పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, వైస్ ఛైర్మన్ షేక్ ఖాదర్ బాషా, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, వజ్రం కిషోర్, మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, జనసేన నాయకులు పసుపులేటి నవీన్, బిజెపి నాయకులు జె.రాజ, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, మణి, పూల శేఖర్, సంజాకుల మురళీకృష్ణ, తిరుకాల ఆనంద్ గౌడ్, కృష్ణమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానం: ముస్లిం యూత్ సొసైటీ



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, మల్లవరం గ్రామానికి చెందిన బెజవాడ. ఎల్లమ్మ అనే మహిళకు గర్భసంచి సమస్య వలన రక్తస్రావం ఎక్కువగా కావడం జరిగి యర్రగొండపాలెం పట్టణ రవీంద్ర%ఉ%ఉదయ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బిం పాజిటివ్ రక్తం అవసరం పడగా వారి బంధువులు ముస్లిం యూత్ సొసైటీ సొసైటీ అధ్యక్షులు డా" షేక్ ఇస్మాయిల్ సంప్రదించారు. వెంటనే స్పందించిన ఇస్మాయిల్ సొసైటీ సభ్యుడైన గొల్లవిడుపు గ్రామానికి చెందిన వల్లెం. వెంకటచెన్నయ్య చేత బి పాజిటివ్ రక్తం దానం చేయించి ప్రాణదానం చేయించారు.వెంటనే స్పందించి తన వంతు సమాజసేవగా భావించి రక్తదానం చేసిన రక్తదాత వల్లెం. వెంకట చెన్నయ్య ను డా" మన్నే రవీంద్ర అభినందించారు.

## అసెంబ్లీ సోషల్ మీడియా అధ్యక్షుడు గా శ్యామ్ ప్రసాద్ రెడ్డి.



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) హిందూపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా శ్యామ్ ప్రసాద్ రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, తనను పార్టీ కోసం నిరంతరం నిజాయితీగా పనిచేసిన కార్యకర్తగా గుర్తించి ఈ బాధ్యత అప్పగించినందుకు రాష్ట్ర వైయస్సార్సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి, సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషా శ్రీ చరణ్ కు మరియు అసెంబ్లీ ఇంచార్జ్ దీపిక రెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## వైసిపి పార్టీ ఆఫీసులో ఘనంగా మే డే దినోత్సవం



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : పట్టణంలో వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా ఆటో యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి కార్మిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, నియోజవర్గం యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, నియోజవర్గం మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, కామి వెంకటేశ్వర్లు, వేలూరు రమేష్,అస్లాం, జుమ్లేషా, గౌస్ బాషా, ఫజల్, షబ్బీర్, ఉస్మాన్, మస్తన్, ఆటో యూనియన్ నాయకులు దస్తగిరి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన టిడిపి నాయకులు ఉప్పలపాటి, మెంట



పామూరు, మండలం రిపోర్టర్ - బండి రమేష్ శుభోదయం (శుభోదయం న్యూస్): పామూరు పట్టణం లోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఆకుల వీధి అంకాలమ్మ వీధిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఫోర్ మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు హరిబాబు మరియు మెంట నరసింహారావు పంపిణీ చేశారు కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పెంచులను పంపిణీ చేశామన్నారు ఉదయం 10 గంటలకే పట్టణం సచివాలయం పరిధిలోని కనీసం 90% పంపిణీ చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జ్ బండ్ల నారాయణ, బిజెపి నాయకులు విజయ్ , నవీన్, కటకం మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు క్రేన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ....



ఒంగోలు, శుభోదయం న్యూస్: అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా ఒంగోలు క్రేన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక బండ్ల మిట్ట నందు జెండాను మాజీ కౌన్సిలర్ కొండూరి విశ్వసేన్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా జరిగిన సభకు సిఐటియు నాయకులు పసుపులేటి నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఉగ్రవాదం మతోన్మాదం శ్రమదోపిడి కి వ్యతిరేకంగా లేబర్ కోడ్లు రద్దుకై పోరాడాలని కార్మిక హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండు అంజిరెడ్డి శ్రీనివాసరావు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పలువురికి గాయాలు



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన తుగ్గలి సమీపంలోనే ఏఎస్ జూనియర్ కళాశాల వద్ద గురువారం మధ్యాహ్నం ఆటో బోల్తా పడడంతో పలువురికి గాయాలయ్యాయి. మండలంలోని రాంపురం కొట్టాలకు చెందిన షేక్ షఫీ, ఎంకే కొట్టాల కు చెందిన కాశీంలు తమ సొంత ఆటోలో గుత్తికి వెళ్లి పంట సాగు చేసేందుకు అవసరమైన విత్తనాలను ఆటోలో తీసుకుని వస్తూ గుత్తిలో హిందూపురం పట్టణానికి చెందిన దాద్ పీరా కుటుంబ సభ్యులు 6 మంది పత్తికొండకు వెళ్లేందుకు ఆటో ఎక్కారు.దీంతో మదనంతపురం గ్రామానికి చెందిన గిరిగేట్ల మహేష్, ఆస్పరి లక్ష్మీనారాయణ లు బైక్ పై వస్తూ ఆటో ను వెనకనుంచి తగిలించడంతో ఆటో బోల్తా పడడంతో జరిగిన ప్రమాదంలో 6 మందికిపైగా గాయాలయ్యాయి .వీరందరిని 108 అంబులెన్స్ లో పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించారు. ఈ మేరకు తుగ్గలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మజ్జిగ పంపిణీ చేసిన విజయ్ కుమార్, కంటా రమేష్



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : పట్టణంలోని 32 వ వార్డు బీపీ అగ్రహారంటర్నింగ్ నందు స్థానిక శాసన సభ్యులుబొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పోలూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మే డే సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి టిడిపి పట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మజ్జిగ పంపిణీ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బాలయ్య, లోకేష్, వెంకటరమణ, ఎంఎస్ రెడ్డి, దొరబాబు, కె.వి ప్రతాప్, మురళి, గోపి యాదవ్, గంగిరెడ్డి భాస్కర్, మునయ్య, మహేష్,గంగ ధరం, అస్సలామ్, చందు, వెంకటేష్ తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలోని మూసి పరిపాక ప్రాంతం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని వాటి యజమానులపై కట్టెల నర్సయ్య,నీలా రవి, పల్సం నర్సయ్యా పై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపారు.ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# బాహుబలి.. అప్పుడే పదేళ్లయిందా?




ఎస్ఎస్ రాజమౌళి- ఆర్కా మీడియాల అసాధారణమైన ముందు చూపు, దార్శనిక ప్రచార శైలి, స్టార్ కాస్టింగ్ పెర్ఫామెన్సెస్, భారీ యాక్షన్ పార్ట్, వీఎఫ్ఎక్స్ సహా ప్రతిదీ బాహుబలిని ప్రపంచ వేదికపై కమర్షియల్ సక్సెస్ గా నిలబెట్టాయి. ఈ సినిమాలో నటించిన ప్రభాస్, రానా, సత్యరాజ్, అనుష్క, రమ్యకృష్ణ, తమన్నా వంటి నటీనటులకు ప్రపంచవ్యాప్త గుర్తింపు దక్కింది. ఆసక్తికరంగా బాహుబలి అనే అంకానికి భీజం పడి ఈ ఏడాది జూన్ నాటికి పదేళ్లు పూర్తవుతోంది. ఈ సందర్భంగా ఈ మాస్టర్ పీస్ ని తిరిగి థియేటర్లలో రీరిలీజ్ చేస్తుండడం ఆసక్తిని కలిగిస్తోంది. పెద్ద స్క్రీన్లలో బాహుబలి ఫ్యాన్స్ మరోసారి సినిమాని వీక్షించి ఆస్వాధించేందుకు ఆస్కారం ఏర్పడింది. బాహుబలి నిర్మాత శోభు యార్లగడ్డ ఈ ప్రకటనను సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది. 2025 అక్టోబర్‌లో భారతదేశం సహా అంతర్జాతీయంగా ఈ చిత్రాన్ని తిరిగి విడుదల చేస్తామని శోభు తన ప్రకటనలో వెల్లడించారు. ఇది అభిమానులకు వేడుక అవుతుందని అన్నారు. అప్పుడే 10 సంవత్సరాలు అయిందా? అంటూ అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. నేను నిజానికి నెట్‌ఫ్లిక్స్‌లో బాహుబలి 2ని తిరిగి చూస్తున్నాను. థియేటర్‌లో బాహుబలిని చూసినప్పుడు నాకు కలిగిన ఉరుములాంటి అనుభవాన్ని గుర్తుచేసుకున్నాను.. రీరిలీజ్ కి శుభాకాంక్షలు అంటూ మరో అభిమాని స్పందించాడు. రాజమౌళి తెరకెక్కించిన బాహుబలి చిత్రాన్ని ఆర్కా మీడియా వర్క్స్ పతాకంపై శోభు యార్లగడ్డ- ప్రసాద్ దేవినేని నిర్మించారు. 10 జూలై 2015న థియేటర్లలో విడుదలైంది. ఈ చిత్రంలో ప్రభాస్ ద్విపాత్రాభినయం చేయగా, రానా దగ్గుబాటి ప్రతినాయక పాత్రలో నటించారు. అనుష్క శెట్టి, తమన్నా, సత్యా రమ్యకృష్ణ పాత్రలకు గొప్ప పేరొచ్చింది. సీక్వెల్ కథతో %-%బాహుబలి 2: ది కన్‌క్లూజన్%-% 2017లో విడుదలై 1000 కోట్లు పైగా వసూలు చేయడం ఒక సెన్సేషన్.

ఇక ఈ దశాబ్ధ కాలంలో బాహుబలి సినిమా గురించి ప్రపంచవ్యాప్తంగా గొప్ప చర్చ సాగింది. ఇది భారతీయ సినిమా దశ, దిశను మార్చేసిన మాస్టర్ పీస్‌గా ప్రపంచ సినీచరిత్రలో నిలిచింది. భారతీయ సినిమా చరిత్రలో ఎన్నో క్లాసిక్ సినిమాలు తెరకెక్కాయి. వాటిలో టాలీవుడ్ నుంచి పాతాళ భైరవి, మాయా బజార్, బాహుబలి అని చెప్పుకోదగ్గ సినిమాలు ఉన్నాయి. ఎంపిక చేయదగిన చాలా క్లాసిక్స్ తెలుగు చిత్రసీమలో తెరకెక్కినా కానీ, ఈ డికేడ్ లో బాహుబలి విస్మరించలేనిది. క్లాసిక్ డేలో పాతాళ భైరవి, మాయా బజార్ చిత్రాలు ప్రపంచస్థాయిలో పేరెన్నిక గన్న చిత్రాలుగా గుర్తింపును తెచ్చుకున్నారు. ఇక ఈ దశాబ్ధ కాలంలో బాహుబలి సినిమా గురించి ప్రపంచవ్యాప్తంగా గొప్ప చర్చ సాగింది. ఇది భారతీయ సినిమా దశ, దిశను మార్చేసిన మాస్టర్ పీస్‌గా ప్రపంచ సినీచరిత్రలో నిలిచింది. దేశీ సినిమా పాన్ ఇండియన్ మార్కెట్లో సత్తా చాటడానికి అవసరమైన బలమైన పునాదిని వేసింది బాహుబలి. వంద కోట్లు అనే మాటను మరిపించి 500 కోట్లు 600 కోట్లు అంటూ రికార్డుల్ని వేటాడిన సినిమాగా బాహుబలి ఒక చరిత్రగా మారింది. దర్శకధీరుడు

# సినిమా చిత్రం

## హిట్ 3ని హిట్ చేయాల్సిన బాధ్యత వాళ్లదే..!




శైలేష్ కొలను హిట్ యూనివర్స్ లో భాగంగా మరో 3 రోజుల్లో ప్రేక్షకుల ముందుకు వస్తున్న సినిమా హిట్ 3. నాని నిర్మాతగా, హీరోగా రెండు బాధ్యతలను ఒకే సినిమాకు చేసిన ప్రాజెక్ట్ ఇది. అందుకే రిలీజ్ ప్రమోషన్స్ ని కూడా డబుల్ ఎనర్జీతో చేస్తున్నాడు. అఫ్కోర్స్ నాని నిర్మాత కాకపోయినా కూడా తన ప్రతి సినిమాకు ఇదే రేంజ్ ప్రమోషన్స్ చేస్తాడని తెలిసిందే. నాని హిట్ 3 సినిమా మే 1న వస్తుంది. చిత్ర యూనిట్ ఈ సినిమా కేవలం పెద్ద వాళ్లకి మాత్రమే అని చెబుతున్నారు. హిట్ 3 సినిమా ఒక క్రైమ్ థ్రిల్లర్ సినిమా.. ఇలాంటి జోనర్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్ చాలా తక్కువమంది ఉంటారు. ముందు ఫ్యామిలీ ఆడియన్స్ ఈ టైప్ సినిమాలు చూడటానికి ఇష్టపడరు. యూత్ ఆడియన్స్ కూడా కొంతమంది మితిమీరిన వైలెన్స్ ని చూడటానికి ఇష్టపడరు. కానీ హిట్ 3 విషయంలో నాని చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. హిట్ 3 ని హిట్ చేయాల్సిన బాధ్యత ఎవరిది అంటే ఎవరైతే క్రైం థ్రిల్లర్ సినిమాలు చూసి ఎంకరేజ్ చేస్తారో వాళ్లది. అంతేకాదు అన్యాయం పట్ల అర్జున్ సర్కార్ లా చేయాలని అనుకునే వారంతా చూడాలి. ఇదే మోటోతోనే నాని అండ్ టీం హిట్ 3 చేశారు. ఐతే సినిమాలో బ్లడ్ బాత్ సీన్స్ ఏదో కావాలని చేసినట్టు కాకుండా అందుకు తగిన మంచి ఎమోషన్ ఉంటుందని నాని బల్ల గుద్ది మరీ చెబుతున్నాడు. ఒక సినిమాను ప్రేక్షకుల ముందుకు తెచ్చేముందు తను ఒక ఆడియన్ లా చూసి ఎంజాయ్ చేస్తాడు, జడ్జ్ చేస్తాడు కాబట్టే నాని సక్సెస్ రేటు అలా ఉంది. హిట్ 3 విషయంలో కూడా నాని కాన్ ఫిడెన్స్ అదే అనిపిస్తుంది. ఎవరైతే థ్రిల్లర్ సినిమాలు చూస్తారో వాళ్లకి కచ్చితంగా ఈ సినిమా నచ్చుతుందని అంటున్నాడు. అంతేకాదు నాని ఈ సినిమాలో చాలా సర్ ప్రైజ్ లు ఉన్నాయని ఊరిస్తున్నాడు. ఆల్రెడీ కార్తీ క్యామియో ఉందని లీక్ అవ్వగా అది ఎలా ఉంటుందో అనే ఎగ్జైట్ మెంట్ ఉంది. సో మే 1న నాని హిట్ 3 ఈ ఫ్రాంచైజీ ఫలితాలను రిపీట్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. నాని సెంటిమెంట్ ప్రకారం రాజమౌళి వచ్చి సినిమాను ఎంకరేజ్ చేశాడు కాబట్టి హిట్ 3 కూడా బాగానే వర్క్ అవుట్ అయ్యేలా ఉంది.

# కూలీ పోటీలో ఉన్నాడా..?

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా కూలీ. ఖైదీ, విక్రం, లియో సినిమాలతో లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ కి సూపర్ క్రేజ్ ఏర్పడిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ యూనివర్స్ లోకి సూపర్ స్టార్ రజినీని కూడా తెస్తున్నాడు లోకేష్. రజిని కూలీ సినిమా ముగింపు దశలో ఉందని తెలుస్తుంది. ఐతే ఈ సినిమా రిలీజ్ విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది. అసలైతే రజినీకాంత్ కూలీ సినిమాను ఆగష్టు 14న రిలీజ్ ఫిక్స్ చేశారు. అసలైతే సమ్మర్ రిలీజ్ అనుకున్న ఈ సినిమా కాస్త ఆగష్టుకి వెళ్లింది. ఐతే అనుకున్నట్టుగా ఆగష్టు 14కి సినిమా వస్తుందా లేదా అన్న డౌట్ మొదలైంది. ఎందుకంటే ఆగష్టు 14న హృతిక్ రోషన్, ఎన్ టీ ఆర్ కలిసి నటిస్తున్న వార్ 2 రిలీజ్ అవుతుంది. ఆ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో భారీగా రిలీజ్ చేస్తున్నారు. కూలీ సినిమాకు పోటీగా ఈసారి ఎన్ టీ ఆర్, హృతిక్ రోషన్ వార్ 2 వస్తుంది. ఈ రెండు సినిమాల మధ్య ఇంట్రెస్టింగ్ ఫైట్ జరగనుంది. ఐతే రజినీ కూలీ రిలీజ్ విషయంపై ఎలాంటి అప్డేట్స్ ఇవ్వట్లేదు. లోకేష్ ఇదివరకు సినిమాల కన్నా కూలీ మీద స్పెషల్ ఫోకస్ చేస్తున్నాడు. రజినీ కూలీ సినిమాలో మన టాలీవుడ్ కింగ్ నాగార్జున తో పాటు కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర కూడా నటిస్తున్నారు. ఈ ఇద్దరి పాత్రలు కూడా సినిమాలో సర్ ప్రైజింగ్ గా ఉంటాయని తెలుస్తుంది. ఒకవేళ ఆగష్టు 14న వార్ 2 కి పోటీగా వచ్చినా అక్కడ రజినీకాంత్ కి తోడుగా నాగార్జున, ఉపేంద్రలు కూడా ఉన్నారు కాబట్టి టఫ్ ఫైట్ ఉంటుందని చెప్పొచ్చు. రజినీకాంత్ కూలీ సూపర్ స్టార్ ఫ్యాన్స్ కి స్పెషల్ ట్రీట్ ఇచ్చేలా ఉంటుందని చిత్ర యూనిట్ అంటున్నారు. జైలర్ తో సూపర్ కంబ్యాక్ ఇచ్చిన రజినీకాంత్ కూలీ తో నెక్స్ట్ లెవెల్ సక్సెస్ అందుకుంటాడని అంటున్నారు. ఐతే ఫ్యాన్స్ మాత్రం సినిమా నుంచి అప్డేట్స్ రావట్లేదన్న విషయంలో అప్సెట్ గా ఉన్నారు. మరి లోకేష్ కూలీ అప్డేట్స్ పై కాస్త దృష్టి పెడితే బాగుంటుందని చెప్పొచ్చు. కూలీ, వార్ 2 పోటీ పడ్డా రెండు వేరు వేరు జోనర్ తెలుగు సినిమాలు కాబట్టి ఇబ్బంది ఉండదు. అంతేకాదు సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ గా ఈ ఫైట్ ని చెప్పుకోవచ్చు.




## ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో

అవమ్మాంయిలు టాలీవుడ్‌లో హీరోయిన్స్‌గా రాణించడం సాధ్యం కాదని చాలా మంది అనుకుంటూ ఉంటారు. నిజంగానే తెలుగు మాట్లాడే హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాల్లో నటించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అయితే కొద్ది మంది అమ్మాయిలు మాత్రం ఉత్తరాది ముద్దుగుమ్మలకు ఏ మాత్రం తీసి పోకుండా అందంగా కనిపించడంతో పాటు, స్కిన్ షో చేయడం ద్వారా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకుంటారు. ఏపీకి చెందిన డింపుల్ హయతి టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించింది. రవితేజతో కలిసి 'ఖిలాడీ' సినిమాలో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. పలు సినిమాల్లో నటించిన డింపుల్ తమిళ్ సినిమాల్లోనూ నటించి మెప్పించేందుకు ప్రయత్నించింది. 19 ఏళ్ల వయసులోనే 'గల్ఫ్' అనే సినిమాలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. 2017లో విడుదల అయిన ఆ సినిమా డింపుల్‌కి నటిగా మంచి పేరును తెచ్చి పెట్టింది. 2019లో ఈమె నటించిన మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ముఖ్యంగా వరుణ్ తేజ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన గద్దలకొండ గణేష్ సినిమాలో చేసిన ఐటెం సాంగ్‌తో టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. జర్రా జర్రా... అంటూ సాగే ఆ పాటకు మంచి రెస్పాన్స్ దక్కింది. దాంతో డింపుల్ హయతి కెరీర్ స్పీడ్ అందుకుంది.



సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా ఈమె అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా బ్లాక్ అండ్ వైట్ సింపుల్ అండ్ గ్లామర్ ఔట్ ఫిట్‌ను ధరించింది. చూపు తిప్పుకోనివ్వకుండా హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. అందమైన ఈ ఖిలాడీ బ్యూటీని ఈ ఫోటోల్లో చూస్తూ ఉంటే గుండె జారి గల్లంతవుతుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో చేస్తున్నా కూడా టాలీవుడ్‌లో ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. డీ గ్లామర్ పాత్రలతో పాటు, గ్లామర్ పాత్రలకు రెడీ అంటూ అన్ని రకాలుగా నటించేందుకు సిద్ధ పడే ఈ అమ్మడు ముందు ముందు టాలీవుడ్‌లో పెద్ద సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో తమిళ తండ్రి, తెలుగు తల్లికి 1998లో ఆగస్టు 21న డింపుల్ హయతి జన్మించింది. పుట్టడం ఏపీలో అయినా పెరగడం మాత్రం హైదరాబాద్‌లోనే జరిగింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టడం కోసం కొన్ని జాతకాలు, ఇతర విషయాలను పరిగణలోకి తీసుకుని తన పేరుకు ముందు హయతిని జత చేసుకుంది. టాలీవుడ్‌లో ఈమెకు చాలా ప్రయత్నాల తర్వాత అవకాశం దక్కింది. మొదటి సినిమా విజయం దక్కించుకోక పోవడంతో ఆఫర్ల కోసం ఎక్కువ రోజులు వెయిట్ చేయాల్సి వచ్చింది. ఐటెం సాంగ్స్‌కి, వెబ్ సిరీస్‌లకు ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్‌గా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాస్త సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తే తమిళనాట ఈ అమ్మడికి వరుస ఆఫర్లు దక్కవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



## అఖండ 3: సర్ ప్రైజ్ ఇవ్వబోతున్న బిగ్ స్టార్



నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ 2 - తాండవం' షూటింగ్‌లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అఖండ సృష్టించిన ప్రభంజనం తర్వాత ఈ కాంబో నుంచి భారీ అంచనాలు నెలకొన్నాయి. టైటిల్ వీడియో విడుదలైనప్పటి నుంచే మూవీపై క్రేజ్ మామూలుగా లేదు. బాలయ్య మాస్ యాటిట్యూడ్, బోయపాటి మాస్ ట్రీట్‌మెంట్ మళ్లీ ప్రేక్షకులను థియేటర్లవైపు రప్పించేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇంతలోనే అఖండ 3కి సంబంధించిన ఆసక్తికర రూమర్స్ తెగ వైరల్ అవుతున్నాయి. అఖండ 2 పూర్తి కాగానే అఖండ 3 ప్రీ-ప్లానింగ్ మొదలైనట్టు టాక్. ఇప్పటికే బాలీవుడ్ స్టార్స్‌తో కూడిన విలన్ క్యారెక్టర్‌లను ఫిక్స్ చేయాలనే ఆలోచన బోయపాటి టీం చేస్తున్నట్టు సమాచారం. అఖండ 2లో సంజయ్ దత్ పాత్ర మేజర్ అట్రాక్షన్ కానుందనే టాక్ వినిపిస్తోంది.

ఇప్పుడు అఖండ 3 కోసం సన్నీ డియోల్ పేరూ గట్టిగా వినిపిస్తోంది. లేటెస్ట్ గా అఖండ 2 సినిమా జార్జియాలో కొత్త షెడ్యూల్‌ను ప్రారం భించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ షెడ్యూల్‌కు స్పెషల్ ఆకర్షణగా బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్ జాయిన్ అవు తున్నారట. అయితే అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, సన్నీ డియోల్ ఈ సినిమాలో కేవలం గెస్ట్ రోల్‌లో మాత్రమే కనిపించబోతున్నారని తెలుస్తోంది. పూర్తి లెంగ్త్ విలన్ రోల్ అనుకోకుండా, ఒక కీలకమైన చిన్న పాత్రలో ఫుల్ పవర్ ప్యాక్ గెస్ట్ అప్పియరెన్స్ ఇవ్వనున్నారని సమాచారం. సన్నీ డియోల్ పాత్ర గురించి కొన్ని రిపోర్ట్స్ ప్రకారం, ఆయన గెస్ట్ రోల్ అఖండ ఫ్రాంచైజీలో మూడో భాగానికివేదిగా మారే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ, సన్నీ డియోల్ అఖండ యూనివర్స్‌లో ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకుల్లో మంచి ఉత్సాహాన్ని రేపుతోంది. సన్నీ డియోల్ తన లేటెస్ట్ చిత్రం 'జాట్'తో బా క్సాఫీస్ వద్ద దుమ్మురేపుతున్నారు. 100 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ సినిమా విజయంతో సన్నీ డియోల్ మళ్లీ ఫామ్‌లోకి వచ్చారు. ఈ హవాలో అఖండ 2లో గెస్ట్ రోల్ చేయడం ఆయన కెరీర్‌కు మరింత బూస్ట్ ఇచ్చేలా చేస్తుందా అనే ఆసక్తి అందరిలో ఉంది. మొత్తం మీద అఖండ 2లో సన్నీ డియోల్ గెస్ట్ రోల్ సినిమాకు అదనపు మసాలా జోడించనుంది. బాల య్య పవర్, బోయపాటి మాస్ ట్రీట్‌మెంట్‌తో కలిసి సన్నీ సర్ప్రైజ్ అప్పియరెన్స్ ప్రేక్షకులకు ఫుల్ కిక్ ఇచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మరి అధికారిక వివరాలు ఎప్పుడు బయటకు వస్తాయో చూడాలి